ANDHRA JYOTI, VIJAYAWADA. Regd. No. HVJ 37

# ఆంధ్రజ్యోతి

ఉదయం

★★★ Telephones : 74212, 74343

సంపుటి 18 సంచిక 54 | విజయవాడ, ఆగస్టు 24 1977 బుధవారం | 6 పేజీలు 30 పైసలు

123588

"ఆంధ్రజ్యోతి" చందారేట్లు

| దినపత్రిక ఏజెంటుద్వారా | రు.పై. | పోస్టుద్వారా రు.పై. |
|---|---|---|
| 1 నెలకు | 9-40 | 10-00 |
| 3 నెలలకు | 28-20 | 30-00 |
| 6 నెలలకు | 56-40 | 60-00 |
| 12 నెలలకు | 112-80 | 120-00 |

| వచిత్ర వార పత్రిక ఏజెంటుద్వారా | రు.పై | పోస్టుద్వారా రు.పై |
|---|---|---|
| 3 నెలలకు | 9-75 | 10-40 |
| 6 నెలలకు | 19-50 | 20-80 |
| 12 నెలలకు | 39-00 | 41-60 |

# యూత్ కాంగ్రెస్ నిధుల దుర్వినియోగం ఆరోపణపై మాజీ మంత్రి బన్సీలాల్ అరెస్టు

భివానీ, ఆగస్టు 23— యువజన కాంగ్రెస్ నిధులను ఐదు లక్షల రూపాయల మేరకు దుర్వినియోగం చేసినట్టు ఆరోపణపై మాజీ రక్షణ మంత్రి శ్రీ బన్సీలాల్‌ను నేడు అరెస్టు చేశారు.

అవినీతి నిరోధక చట్టం క్రింద నమోదైన కేసు సందర్భంలో పంజాబ్-హర్యానా హైకోర్టు ఆదేశాలను పురస్కరించుకొని దర్యాప్తు జరిపే నిమిత్తం బన్సీలాల్‌ను పోలీసు స్టేషన్‌కు పిలిపించి వెంటనే అరెస్టు చేశారు.

ఇండియన్ పీనల్ కోడ్ 420, 406, 408, 467, 468, 120.బి సెక్షన్లకింద, యువజన కాంగ్రెస్ నిధుల దుర్వినియోగం గురించి నేడు కొత్తగా నమోదైన కేసు సందర్భంలో బన్సీలాల్‌ను అరెస్టుచేసినట్టు పోలీసు వర్గాలవారు తెలిపారు.

యువజన కాంగ్రెస్‌కు చెందిన మూడున్నర లక్షల రూపాయల నగదును, మూడు మెటడార్ వాహనాలను బన్సీలాల్ దుర్వినియోగం చేసినట్టు భివానీ పోలీసు స్టేషన్‌లో నమోదైన ఎఫ్.ఐ.ఆర్. పేర్కొనుచున్నది.

బన్సీలాల్‌ను విజిలెన్స్ విభాగానికి చెందిన పోలీసు సూపరింటెండెంట్ శ్రీ రాజ్ సింగ్ అరెస్టు చేశారు

బన్సీలాల్‌ను నేడు స్థానిక న్యాయస్థానంలో హాజరుపరుస్తారు. ఈ కేసులో మరి కొందరు కూడా వున్నారని పోలీసులు చెప్పారు. కాని వారి పేర్లు వెల్లడించడానికి నిరాకరించారు.

ఇద్దరు దుస్తులు ధరించిన బన్సీలాల్ పోలీసుస్టేషన్‌లో అడుగుపెట్టడంతోనే పోలీసు అరెస్టు చేశారు. తనకు వ్యతిరేకంగా మరో కొత్త కేసు నేడు రిజిస్టరైన విషయం బన్సీలాల్‌కు తెలియదు.

బన్సీలాల్ సోదరుడు, స్థానిక న్యాయవాది అయిన శ్రీ రఘువీర్ సింగ్ తన అన్నకు భోజనం తెచ్చిపెట్టడానికి పోలీసులు అనుమతించారు.

ఇదివరకు తనపై దాఖలైన కేసులన్నిటిలో బన్సీలాల్ బెయిల్ పొంది వున్నారు.

## శ్రీ దేవరాజ్ అర్స్‌పై మాజీ మంత్రి ఆరోపణ

బెంగుళూరు, ఆగస్టు 23— ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ అర్స్ తన పట్ల అమిత ద్వేషాన్ని చూపడమే తన రాజీనామాకు కారణమని కర్ణాటక ప్రభుత్వంనుంచి నిష్క్రమించిన సీనియర్ హరిజన నాయకుడు శ్రీ ఎం. మల్లికార్జునస్వామి మొన్న ఇక్కడ ప్రకటించారు.

ఈ మధ్య శ్రీమతి గాంధి పౌనార్ యాత్ర, పాట్నా సందర్శన మహేష్‌యోగితో సమావేశం జరిపారు.

## గఫార్ ఖాన్‌పై పాక్ పత్రికల సానుభూతి

న్యూఢిల్లీ, ఆగస్టు 23— పాకిస్తాన్ పత్రికలు పెక్కు సంవత్సరాలలో తొలిసారిగా ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్‌పట్ల ఆయన కుటుంబంపట్ల సానుభూతి పూర్వకమైన వ్యాఖ్యలు ప్రచురిస్తున్నాయి.

ఇట్టి ధోరణి ప్రదర్శిస్తున్న పాకిస్తాన్ పత్రికలలో ఉర్దూ వారపత్రిక "ఛట్టాన్" ఒకటి. ఇది గఫార్ ఖాన్ కుటుంబం పట్ల పదవీచ్యుతుడైన ప్రధాని జుల్.ఎ. భుట్టో అవలంబించిన వైఖరిని నిశితంగా విమర్శించింది. స్వాతంత్ర్యం పూర్వపు రోజులలో బాద్‌షా ఖాన్ కాంగ్రెసును ఇరుకపరచిన కారణంగా ఆయన కుమారుడు, నేషనల్ అవామిపార్టీ నాయకుడు అయిన ఖాన్ అబ్దుల్ వలీఖాన్‌ను పాకిస్తాన్ విద్రోహిగా శ్రీ భుట్టో నిరూపించడాన్ని ఈ పత్రిక తీవ్రంగా గర్హించింది.

స్వాతంత్ర్య సమరం కొనసాగిన కాలంలో ముస్లింలీగ్‌ను వ్యతిరేకించిన వారు ఇంత కొందరు వున్నారని, కాని తరందరూ తర్వాత నిజమైన పాకిస్తానీయులుగా పరిగణన పొందారని ఈ వారపత్రిక ప్రకటించింది.

క్రిందటి వారం జరిగిన ఫక్తూన్ విద్యార్థి సమాజ్య సమావేశంలో ఖాన్ ప్రసంగించారు. భారత జాతీయ కాంగ్రెసులో చేరివుండడం తప్పు కాదనీ ఆయన అభిప్రాయం. ఈ ప్రసంగం చేసిన తర్వాత బాద్‌షాఖాన్‌ను బలూచిస్తాన్ నుంచి బహిష్కరించారు. ఈ బహిష్కరణ సంఘటనను దృష్టిలో వుంచుకొని ఇప్పుడు ఈ వారపత్రిక ఇట్టి వ్యాఖ్య చేసింది.

బాద్‌షాఖాన్ తన ప్రసంగంలో ఏ విధంగా పేర్కొన్నట్టు ఆ దినపత్రిక "జంగ్" ఉపహరించింది. కాంగ్రెసు హిందువుల పార్టీ కాదు. ప్రజలందరి పార్టీ. ఖాన్- ఇ-ఆజమ్ జిన్నా కూడా ఒకప్పుడు ఆ పార్టీ సభ్యుడే."

## కేంద్ర మంత్రుల ఫోను బిల్లులు

హైదరాబాద్, ఆగస్టు 23— ఆంధ్ర కేంద్ర మంత్రుల ఫోన్ బిల్లులు తొలి మూడు మాసాలకు అంటే ఏప్రిల్ మొదటి తేదీనుంచి జూన్ 30వ తేదీ వరకు ఈ క్రింది విధంగా వున్నాయి.

| | (రూపాయలలో) |
|---|---|
| ప్రణవ్ ముఖర్జీ | 4,086-07 |
| జగజీవన్‌రామ్ | 1,866-00 |
| వాజ్‌పాయి | 845-00 |
| పెద్దాండెత్ | 448-00 |
| మోహన్ ధారియా | 4,081-25 |
| [illegible] | 3,898-46 |
| [illegible]దుదంగావ్ | 5,314-75 |
| హరజ్ సింగ్ | 5,3[illegible]5-70 |
| [illegible]జ పట్నాయక్ | 5,809-41 |
| రవీంద్రవర్మ | 6,808-70 |
| అద్వాని | 7,341-80 |
| వికింటర్ శుక్ల | 6,038-70 |
| రామచంద్రన్ | 7,874-50 |
| చవాన్ | 8,116-30 |
| బాబూ | 8,767-95 |
| శాంతకుమార్ | 8,829-91 |
| హెచ్.ఎం. పటేల్ | 9,153-20 |
| బ్రిజ్‌లాల్ వర్మ | 10,888-10 |
| బహుగుణ | 11,451-61 |
| రాజ్ నారాయణ్ | 17,743-85 |

## ఇద్దరు హరిజన యువకులపై దౌష్ట్యం

పుదుచ్చేరి, ఆగస్టు 23—రాజ్యసభ సభ్యుడు శ్రీ వి. పి. మునుస్వామి మొన్న ఒక ప్రకటన చేస్తూ ఇద్దరు హరిజన యువకులపై సవర్ణ హిందువులు దౌర్జన్యం చేసినట్టు ఆరోపించారు.

ఇక్కడికి సుమారు 16 కిలోమీటర్ల దూరంలో టి.ఎన్. వళయం అనే గ్రామం వుందని, అక్కడ సవర్ణ హిందువులు ఒక ఉత్సవాన్ని జరుపుకొన్నారని, ఈ వేడుకను చూడాలనే కుతూహలంతో ఆ రోజున గ్రామంలో ప్రవేశించిన వేరానికి ఇద్దరు హరిజన యువకులను తీవ్రంగా కొట్టారని శ్రీ మునుస్వామి తెలియజేశారు.

40 మంది సవర్ణ హిందువులతో కూడిన ఒక మూక ఆ ఇద్దరు హరిజన యువకులను ఎదిరించి వారిని కిరగగొట్టారని, తర్వాత వారు హరిజన యువకులపై పోలీసులకు కూడా ఫిర్యాదు చేశారని ఆయన చెప్పారు.

## అస్సాం మంత్రివర్గంపై దర్యాప్తు కమిషన్ వెంటనే అసాధ్యం

### —ప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ వివరణ

గౌహతి, ఆగస్టు 23— శ్రీ ఎస్. సి. దేవ్‌పూరీలో గంటసేపు గడిపినప్పుడు సిన్హా నాయకత్వాన వున్న అస్సామ్ మంత్రి అస్సామ్ మంత్రివర్గ సభ్యులను ఆయన వర్గంపై జనతా లెజిస్లేచర్ పార్టీ చేసిన కలుసుకొన్నారు.

అవినీతి ఆరోపణల విచారణకై దర్యాప్తు కమిషన్‌ను వెంటనే నియమించే అవకాశం లేదని ప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ నే దిక్కడ వ్యక్తం చేశారు.

అస్సామ్, మేఘాలయ రాష్ట్రాలలో రెండు రోజుల పర్యటన ముగించుకొని ఢిల్లీకి బయలుదేరే ముందు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, ఏ చర్య అయినా గైకొనే ముందు ఆరోపణలను సవ్యంగా పరిశీలించవలసి వున్నదని ప్రధాని అన్నారు.

అవినీతి, జవహర్ నగర్‌లో ఎ.ఐ.సి.సి. సమావేశాలకై అధికార యంత్రాంగం, ప్రజాధనం దుర్వినియోగం మొదలుగాగల ఆరోపణలతో జనతా లెజిస్లేచర్ పార్టీ గత జూన్‌లో వినతిపత్రం సమర్పించింది. ఎ.ఐ.సి.సి. సమావేశాలకై 57 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం ఖర్చుపెట్టిందని వారు ఆరోపించారు.

ఈశాన్య మండలానికి తిరిగి ఎప్పుడు వస్తారని ప్రశ్నించగా, ఇక్కడి ప్రజలను వారి సమస్యలను తెలుసుకోవడానికి, వాటి పరిష్కారానికై వీలైనంత తరచుగా వస్తుంటానని ప్రధాని అన్నారు.

ప్రధాని శ్రీ దేశాయ్ నేటి ఉదయం బార్‌హార్ విమానాశ్రయం నుంచి ఢిల్లీకి బయలుదేరి వెళ్ళారు.

ఈశాన్య మండల రాష్ట్రాల గవర్నర్ శ్రీ ఎల్.పి. సింగ్, అస్సాం ముఖ్యమంత్రి శ్రీ ఎస్.సి. సిన్హా తదితర రాష్ట్రమంత్రులు, జనతాపార్టీ రాష్ట్ర నాయకులు పలువురు ప్రజలు ప్రధానికి వీడ్కోలు చెప్పారు.

### ప్రధాని ఢిల్లీ తిరిగిరాక

న్యూఢిల్లీ, ఆగస్టు 23— ఈశాన్య మండలంలో రెండు రోజులపాటు పర్యటించి ప్రధాని శ్రీ మొరార్జీ నే దిక్కడికి తిరిగి వచ్చారు.

పాట్నా, గౌహతి, షిల్లాంగ్ తదితర ప్రదేశాలను ఆయన సందర్శించారు.

కోర్టులో పేరుకొని పోయిన కేసులను న్యాయవాదుల సహకారంతో పరిష్కరించవలసిన అవసరాన్ని లోక్‌సభ స్పీకర్ శ్రీ కె.ఎస్. హెగ్డే స్పష్టం చేసినట్టు మంగళూరు వార్త.

## "సమాచార్" సంస్థ రద్దుకు కులదీప్ సంఘం సిఫార్సు

న్యూఢిల్లీ, ఆగస్టు 23— అత్యయిక స్థితి సమయంలో ఏర్పాటు చేసిన భారత దేశపు తొలి సమష్టి వార్తా సంస్థ "సమాచార్"ను రద్దు చేయాలని, వార్తాసంస్థలపై ప్రభుత్వం నియమించిన పరిశీలక సంఘం సిఫార్సు చేసింది.

శ్రీ కులదీప్‌నయర్ అధ్యక్షతన ఏర్పాటైన ఈ పరిశీలక సంఘం సమర్పించిన నివేదికను నేడు ప్రభుత్వం విడుదలచేసింది. సమాచార్‌కు బదులు రెండు వార్తాసంస్థలను-సందేశ్ అనే సంస్థను ఇంగ్లీషులో వార్తలు సంపడానికి, వివిధ భారతీయ భాషలలో వార్తలు సంపటానికి "వార్త" అనే సంస్థను ఏర్పాటు చేయాలని ఈ సంఘం తమ నివేదికలో సిఫార్సు చేసింది.

ఈ కొత్త ఏర్పాటు పార్లమెంటు ఆమోదంతో జరగాలనీ, దానిని 10 సంవత్సరాల తరువాత తిరిగి పరిశీలించాలనీ కూడా కులదీప్‌నయర్ సంఘం సిఫార్సుచేసింది. ఈ సంఘంలో 12 మంది సభ్యులున్నారు.

కొత్తగా ఏర్పాటుచేసే "సందేశ్", "వార్త" వార్తాసంస్థలు ప్రత్యేక స్వతంత్ర ప్రతిపత్తిని కలిగివుండాలని, వార్తల సేకరణలో స్వేచ్ఛ కలిగివుండి, స్వంత పెరిప్రింటర్ వ్యవస్థ వుండాలని విస్తరణకు వీటికి పూర్తి అధికారం వుండాలని ఈ సంఘం సిఫార్సుచేసింది.

దేశంలో రెండుకంటె ఎక్కువగా వార్తా సంస్థలుండాలని ఈ సంఘం అభిప్రాయపడ్డది. కొన్ని వార్తాపత్రికలు తామంతట తాము వార్తాసంస్థలను ఏర్పాటు చేసుకోగలవన్న ఆశాభావాన్ని ఈ సంఘం వ్యక్తం చేసింది.

కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ అర్స్ ఆగస్టు 20వ తేదీన తన 63వ జన్మదినోత్సవం జరుపుకున్నట్టు బెంగుళూరు వార్త.

## నీటితొట్టిలో పడి ఇరుపురు పిల్లల దుర్మరణం

### విజయవాడలో దుర్ఘటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, ఆగస్టు 23— ఇంటి నిర్మాణం కోసం నిర్మించిన నీటి కుండీలో పడి ఇద్దరు పిల్లలు నేటి ఉదయం దుర్మరణం పాలయ్యారు. గాంధినగరంలో ఈ దుర్ఘటన జరిగింది.

శ్రీ వెంకటేశ్వరరావు, అనే ఆయన ఇంటి నిర్మాణం ప్రారంభించి, నీటిని నిల్వ చేయడంకోసం నేల లోపలకు ఒక టాంకు నిర్మించారు. అప్పారావు అనే ఆతడిని వాచ్‌మెన్‌గా నియమించుకున్నారు.

అప్పారావుకు భార్య, ముగ్గురు పిల్లలు. భార్య ప్రొద్దుటే కూరగాయలు అమ్ముకోవడానికి వెళ్ళిందట. ఎనిమిది గంటల ప్రాంతంలో పనిమీద అప్పారావు కూడా బయటకు వెళ్ళాడట.

ఈ సమయంలో దుర్ఘటన జరిగినట్టు పోలీసులు తెలిపారు. అప్పారావు తిరిగి వచ్చేసరికి నాలుగేళ్ళ ఆడపిల్ల, ఒకటిన్నరేళ్ళ పిల్లవాడు గుంటలో పడివున్నారని. బయటకు తీసేసరికే మరణించారని పోలీసులు తెలిపారు.

ఏడవ టౌన్ సబ్‌ఇన్స్పెక్టరు శ్రీ ఎ. ఎస్. ఎన్. రెడ్డి కేసు రిజిష్టరు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## సి. బి. ఐ. అధికారినని మోసగించిన వ్యక్తి అరెస్టు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

అంబాజీపేట, ఆగస్టు 23 — ఇక్కడికి సమీపంలోని పుల్లేటికుర్రు గ్రామంలోని అయ్యన్న మెడికల్ స్టోర్స్‌లోనికి గోకా సత్యనారాయణ అనే వ్యక్తి ఈ నెల 21 తేదీన ప్రవేశించి, తాను సి.బి.ఐ. కి చెందిన వ్యక్తినని, మెడికల్ షాపును సోదాచేయాలనుపంటున్నట్టు అధికార స్వరంతో చెప్పారు. తీవ్ర పరిణామాలను ఎదుర్కోవలసి వుంటుందని షాపు యజమాని శ్రీ గోకవరపు వెంకటసత్యనారాయణమూర్తిని బెదరించి, గ్రామ మునసబు సమక్షంలో షాపుకు సీలువేసి, రాచపుపాలెంలో తాను బసచేసిన లాడ్జికి తిరిగి వచ్చారు.

నిన్నపుల్లేటికుర్రు గ్రామానికి వచ్చి, ఆ వ్యక్తి మందుల దుకాణాన్ని తెరచారు. షాపు యజమాని అనుమానించి ఈ విషయాన్ని కొత్తపేట పోలీసులకు తెలియజేశారు.

పోలీసులు విచారించి ఆ వ్యక్తి సి.బి.ఐ. అధికారి కాదని, అతను చూపించిన గుర్తింపు కార్డు బోగస్ కార్డని కనుగొని కస్టడీలోకి తీసుకున్నట్టు పోలీసులు "ఆంధ్రజ్యోతి" విలేకరికి తెలియజేశారు.

నిందితుడు పశ్చిమ గోదావరి జిల్లాలోని పిప్పుర్రు గ్రామానికి చెందిన వ్యక్తి అని పోలీసులు తెలిపారు. నిందితునినుంచి పోలీసు శాఖలోని ఉన్నతాధికారుల చిరునామాలు వ్రాసివున్న నీలు వేసిన కవర్లను, ఒక ప్లాస్టిక్ బ్యాడ్జి, గమ్‌బాటల్, స్టాంప్‌పాడ్, కొన్నిపత్రాలతో పాటు రెండు రైఫిళ్ళను, ఒక తెమెరాను, ఒక పోలీసు బెల్టు, ఒక విజిల్‌ను పోలీసులు స్వాధీనంచేసుకున్నారు.

ఐ.పి.సి 419వ సెక్షన్ క్రింద పోలీసులు కేసు నమోదు చేశారు. అమలాపురం పోలీస్ డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీ ఎస్. రాజశేఖరం పర్యవేక్షణలో సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎస్.సుబ్బారావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నిందితుని కొత్తపేట మేజిస్ట్రేట్ కోర్టుకు రిమాండ్‌కు పంపారు.

## ప్రజాస్వామ్యవాదినని ప్రజలకు విశ్వాసం కలిగిస్తేనే శ్రీమతి గాంధికి భవిష్యత్తు

### ప్రజలలో ఆమెకు ఇంకా పలుకుబడివుందని శ్రీ జయప్రకాశ్ ప్రకటన

పాట్నా, ఆగస్టు 23— ప్రజాస్వామ్యం పట్ల విశ్వాసాన్ని ప్రకటించి, తమకు ఇక ఏ మాత్రం నియంతృత్వంపాలనపై ఆసక్తి లేదని ప్రజలకు నిరూపించగలిగితే మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధికి రాజకీయ భవిష్యత్తు వుంటుందని శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నేడు చెప్పారు

పత్రికా విలేకరులతో శ్రీ జయప్రకాశ్ ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ, ఆమె తన గుణం మార్చుకుని పార్టీలోను, వెలుపల కూడా ప్రజాస్వామ్యానికి బద్ధురాలైనట్టు తన చర్యల ద్వారా నిరూపించుకోగలిగితే ఆమెకు తప్పకుండా భవిష్యత్తు వుంది అని అన్నారు. ఆమె వృద్ధురాలు కాదు పైగా ప్రజలలో పలుకుబడి వుంది అని ఆయన అన్నారు.

ఓటమి తర్వాత ఆమె ప్రవర్తనలోను, ప్రకటనలలోను తన నియంతృత్వ ధోరణిని మార్చుకున్నలక్షణాలు కనిపించాయా? అని ప్రశ్నించగా, లేదని శ్రీజయప్రకాశ్ ఖండితంగా అన్నారు. అయితే, మార్పు రాదని అనలేమని, పరిస్థితుల ప్రభావం అటువంటిదని ఆయన వ్యాఖ్యానించారు.

ఎమర్జన్సీ ప్రకటించినందుకుగాని, ఆ ఎమర్జన్సీలో జరిగిన అత్యాచారాల పట్లగాని ఆమె ఇంతవరకు పశ్చాత్తాపమే వ్యక్తం చేయని విషయాన్ని ఒక విలేకరి శ్రీ జయప్రకాశ్ దృష్టికి తేగా, పశ్చాత్తాపం ప్రకటించడానికి కూడా ఒక వ్యక్తిలో గొప్ప దనం వుండాలికదా! అని అన్నారు.

మరొక ప్రశ్నకు ఆయన బదులు చెబుతూ, ఆమె మారలేదని. తన నియంతృత్వ వైఖరిని విడనాడలేదని ప్రజలు విశ్వసించడమే కొనసాగితే, ముమ్మందు కూడా ఆమెను. ఆమె పార్టీని ప్రజలు తోసివేయగలరని స్పష్టం చేశారు

ఇటీవల ఆయనను కలుసుకొన్నప్పుడు ఎమర్జన్సీని విధించినందుకుకాని, ఆయన వంటి నాయకులపట్ల చూపిన అగౌరవానికి కాని శ్రీమతి గాంధి విచారాన్ని ప్రకటించారా అని అడగ్గా. అసలు ఆ విషయమే చర్చకు రాలేదని శ్రీ జయప్రకాశ్ తెలిపారు.

సమావేశం తర్వాత ఆమెకు ఉజ్వల భవిష్యత్తును ఆకాంక్షిస్తున్నట్టు తాము చెప్పిన మాటలు కేవలం సద్భావంతో అన్నవేనని ఆయన మరొక ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

నెహ్రూ కుటుంబంతో తమ కుటుంబానికి గల సన్నిహిత సంబంధాలను ఆయన వివరించారు. పండిట్‌జీని నేను ఎల్లప్పుడు సోదరునివలె తలిచాను. ఆయన కూడా నన్ను అలాగే చూసేవారు. నా భార్య ప్రభావతి కూడా కమలా నెహ్రూను సన్నిహిత స్నేహితురాలిగా పరిగణించేది శ్రీమతి గాంధిని తాము ఎల్లప్పుడు సొంత కుమార్తెగా పరిగణించేవారమని, ఆ భావం ఇప్పటికీ చెరిగిపోలేదని శ్రీ జయప్రకాశ్ చెప్పారు.

1974 లో తాము ప్రారంభించిన ఉద్యమం శ్రీమతి గాంధిని అధికారం నుంచి తొలగించడానికి ఎన్నడూ ఉద్దేశించలేదని. కొన్ని చర్యలు గైకొనవలసిందిగా మాత్రమే తాము ప్రభుత్వాన్ని కోరామని ఆయన చెప్పారు. అలహాబాద్ హైకోర్టు తీర్పు తర్వాత మాత్రమే ఆమె రాజీనామా చేయాలని తాము కోరామని ఆయన వివరించారు

### హరిజనులకు రక్షణ

తమ హక్కులను పరిరక్షించుకొనడానికి, తమ జీవన పరిస్థితులను మెరుగుపరుచుకోవడానికి హరిజనులు అట్టడుగు స్థాయి నుంచి సమీకృతం కావాలని శ్రీ జయప్రకాశ్ కోరారు.

తాము ప్రవచించిన వర్గ పోరాటం శాంతియుతమైనది, హింసారహితమైనదేనని ఆయన స్పష్టంచేశారు. హింస ప్రజ్వరిల్లితే నష్టపోయేది బలహీనవర్గాల వారేనని

(మిగతా 4 వ పేజీలో)

## శ్రీమతి గాంధిపై కోర్టు ధిక్కారం కేసు

# టైమ్స్ విలేకరి అఫిడవిట్ దాఖలుకై హైకోర్టు ఆదేశం

అల్లాహాబాద్, ఆగస్టు 23—పత్రికా ప్రతినిధులతో శ్రీమతి ఇందిరా గాంధి గోష్ఠి వార్త ఎంపిన "టైమ్స్ ఆఫ్ ఇండియా" (న్యూఢిల్లీ) విలేకరి అఫిడవిట్ చేయాలని అల్లాహాబాద్ హైకోర్టు నిన్న ఆదేశించింది

ఫిబ్రవరి 8 వ తేదీనాడు "టైమ్స్ ఆఫ్ ఇండియా"లో వెలువడిన వార్తలో జస్టిస్ కె. ఎం. ఎల్. సిన్హా పై పిందాపూర్వకమైన వ్యాఖ్య లున్నాయని. ఆ విధంగా హైకోర్టు ధిక్కారం జరిగిందని ఆరోపిస్తూ శ్రీ రాకేశ్ ద్వివేది దరఖాస్తు దాఖలు చేశారు. శ్రీమతి ఇందిరా గాంధిపై కోర్టు ధిక్కారం నేరం విచారణ జరగాలని ఆయన కోరారు.

తన ఎన్నికల కేసులో అలహాబాద్ హైకోర్టు తీర్పును అత్యంత పిందాపూర్వకమైన రీతిలో శ్రీమతి గాంధి వ్యాఖ్యానించారని, ఆ విధంగా కోర్టును అగౌరవపరచడం జరిగిందని, ఆ వ్యాఖ్యల వార్తను ప్రచురించడం ద్వారా "టైమ్స్ ఆఫ్ ఇండియా" ఎడిటర్, ముద్రాపకుడు కూడా కోర్టు ధిక్కార నేరం చేశారని దరఖాస్తు దారు పేర్కొన్నారు.

ఫిబ్రవరి 6వ తేదీన అప్పటి ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధిని కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల సంఘ సమావేశం జరిగిన వెంటనే పత్రికా ప్రతినిధులు కలుసుకొన్నారని, వారి ప్రశ్నలకు సమాధానంచెబుతూ, 1975 జూన్ 12 వ తేదీనాటి హైకోర్టు తీర్పును న్యాయపరిధిలో రీతిలో ఆమె ప్రస్తావించారని దరఖాస్తుదారు పేర్కొన్నారు.

శ్రీమతి గాంధి అన్న మాటలు అత్యంత పిందాపూర్వకంగా వున్నాయని. కోర్టును కించపరిచేవిగా వున్నాయని ఆయన ఆరోపించారు.

"రీత్సు చెప్పిన జస్టిస్ శ్రీ కె. ఎం. ఎల్. సిన్హా, కొందరు ప్రతిపక్ష నాయకులతో కుమ్మక్కయినారని, నిజాయితీ రహితంగా తీర్పు చెప్పారని, అతీద్వేషిదో ప్రతిపక్ష నాయకులకు ముందే తెలుసునని పాఠకులకు అభిప్రాయం కలిగే రీతిలో ఆమె మాటలున్నాయని" ఆయన ఆరోపించారు.

న్యాయం దృష్ట్యా, కేసును సవ్యంగా పరిష్కరించడానికై, 1977 ఫిబ్రవరి 8వ టైమ్స్ ఆఫ్ ఇండియాలో ప్రచురితమైన వార్త పంపిన విలేకరి అఫిడవిట్ దాఖలు చేయాలని న్యాయమూర్తులు శ్రీ సి. ఎస్. పి. సింగ్, శ్రీ బి. ఎన్. సక్సేనా ఆదేశించారు.

జర్నలిస్టు వృత్తి ధర్మం రీత్యా వార్త పంపిన రిపోర్టరు పేరు వెల్లడించడానికి పత్రిక ఎడిటర్, ప్రింటర్ నిరాకరించిన దృష్ట్యా అఫిడవిట్‌కై కోర్టు ఆదేశించింది.

శ్రీమతి ఇందిరాగాంధి కూడా కావాలను

(మిగతా 4 వ పేజీలో)

# గోధుమ ఉత్పత్తి లక్ష్య సాధనకై ద్విగుణీకృత కృషి

### శాస్త్రజ్ఞులకు కేంద్ర వ్యవసాయ మంత్రి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 23— దేశం ఎంతగా ముందంజ వేసినప్పటికీ, నాలుగవ ప్రణాళిక లక్ష్యంగా నిర్ణయించుకున్నట్టు, ఏడాదికి 300 లక్షల టన్నుల గోధుమ ఉత్పత్తిని ఇంకా సాధించవలసి వున్నదని కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ సుర్జిత్ సింగ్ బర్నాలా నే దిక్కడ చెప్పారు.

ఇక్కడ భారత వ్యవసాయ పరిశోధనా సంస్థలో గోధుమ పరిశోధకుల 16వ సమావేశాన్ని ప్రారంభిస్తూ,1966-67లో పోలిస్తే 1971-72 నాటికి గోధుమ ఉత్పత్తి రెట్టింపు అయిందని, 1966-67లో 110 లక్షల టన్నులు ఉత్పత్తి కాగా 1975-76 నాటికి 280 లక్షల టన్నులకు ఉత్పత్తి పెరిగిందని ఆయన అభినందనలు తెలిపారు.

దేశ వ్యవసాయ చరిత్రలో ఇది గణనీయమైన విజయం అని ఆయన అన్నారు. ఉత్పత్తిని ఇంకా పెంచడానికి అవరోధాలు ఏమిటో తెలుసుకోవలసిందిగా ఆయన పరిశోధకులను కోరారు.

వ్యవసాయం, గ్రామీణాభివృద్ధికి కొత్త ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నదని, జాతీయ వ్యవసాయ లక్ష్యాల సాధనకు అవసరమైన ప్రోత్సాహం అంతా ఇవ్వడం జరుగుతుందని శ్రీ బర్నాల్ హామీఇచ్చారు.

1976 నాటికి గోధుమ సగటు దిగుబడి హెక్టారుకు 14.1 క్వింటాళ్ళకు చేరుకున్నప్పటికీ, ఇది ఇంకా చాలా తక్కువ అని, పశ్చిమ యూరప్ దేశాలతో పోలిస్తే మూడవ వంతు మాత్రమేనని ఆయన అన్నారు. ఏ పొలానికి ఆ పొలాన్ని పరిశీలించి, తక్కువ దిగుబడికి కారణాలు ఏమిటో కనుగొని వాటిని సరిదిద్దాలని ఆయన సూచించారు.

అందరు రైతులు ఎరువులను సిఫారసు చేసిన మేరకు వేయలేక పోవచ్చునని, అందువల్ల పరిమితంగా ఎరువులు వేసినప్పటికీ సత్ఫలితాలు ఇవ్వగల రకాలను అభివృద్ధి చేయవలసిందిగా శ్రీ బర్నాల విజ్ఞప్తి చేశారు.

వ్యవసాయ పరిశోధనా సంస్థ డైరెక్టరు డాక్టర్ హెచ్. కె. జైన్ స్వాగతం పలికారు. గోధుమ పరిశోధనలో దేశం అదనిక దశకు చేరుకున్నదని. భిన్న వాతావరణాలకు అవసరమైన వివిధ్నరకాల గోధుమ వంగడాల తయారీకి దేశంలోని శాస్త్రజ్ఞులపై ఆధారపడవచ్చునని ఆయనఅన్నారు.

## చేనేత కార్మికుల సమస్యల పరిష్కారంపై

# త్వరలో దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులసమావేశం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 23— దక్షిణాది రాష్ట్రాలలోని చేనేత కార్మికుల సమస్యలను గురించి చర్చించడానికై వచ్చే నెలలో దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశాన్ని ఏర్పాటు చేయడానికి ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు అంగీకరించినట్టు తెలుస్తున్నది.

చేనేత కార్మికుల నాయకుడు శ్రీప్రగడ కోటయ్య నేడిక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపట్ల కేంద్రం శ్రద్ధ వహించేలా చూడవలసిన అవసరం ఎంతైనా వున్నదని తాను ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశానని, దానికి సమాధానంగా ఆయన దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం ఏర్పాటుకు అంగీకరించినారని తెలియజేశారు.

చేనేత కార్మికులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించగలిగిన సమస్యలను ఇటీవల పరిష్కరించడం జరిగింది. అయితే నూలు, రంగులు, కేటాయింపులు మొదలైన వాటికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం పరిష్కరించవలసిన సమస్యలు ఇంకా అపరిష్కృతంగానే వున్నాయి. దక్షిణాది రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్, ఆ తర్వాత తమిళనాడులో హెచ్చు సంఖ్యలో మగ్గాలు వున్నాయి.

## రాష్ట్రాభివృద్ధి ఋణం పూర్తిగా వసూలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 23— ఆరుశాతం రాష్ట్రాభివృద్ధి ఋణం 10.25 కోట్ల రూపాయల మేరకు పూర్తిగా వసూలైనందున నేటి నుంచి ఋణస్వీకరణను నిలిపివేశారు

## లోకంతీరు

"ఈరోజు కూరలు ఏం చేశారు?"

"అసలు వంట చేయలేదండి, సీజను మారిందిగా. మా ఇంట్లో అందరికి జ్వరాలు!"

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

# చేనేత పరిశ్రమ సమస్యలు

ప్రజల సమస్యలను ప్రభుత్వం తనంతట తాను తెలుసుకోగలగాలి. లేదా, ప్రజలలో ఆయా వర్గాలనుంచి విజ్ఞప్తులు, విన్నపాలు అందుకున్నప్పుడైనా సమస్యలను అవగాహన చేసుకొనడానికి, వాటిని పరిష్కరించడానికి ప్రయత్నించాలి.

అదికూడా జరగనప్పుడు ప్రజలు తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళడానికి సత్యాగ్రహం పద్ధతిలోనో, మరొక పద్ధతిలోనో ఆందోళన చేయడం సహజంగానే జరుగుతుంది. ఇప్పుడు చేనేత పరిశ్రమ విషయంలో ఇంతే జరిగింది.

చేనేత పనివారు ఈ నెల ఆరంభం నుంచి సత్యాగ్రహం జరుపుతున్నారు. వందలాదిగా అరెస్టు అవుతున్నారు. నిరశన దీక్షలు చేస్తున్నారు. పికెటింగ్ జరుపుకున్నారు. ఇంత ఆందోళన తర్వాతగాని చేనేత పరిశ్రమ సమస్యపై ప్రభుత్వం దృష్టి మళ్ళలేదు.

దీనిఫలితంగా మొన్న హైదరాబాదులో ఉన్నతస్థాయి సమావేశం జరిగింది. దానిలో ప్రభుత్వానికి, చేనేత పరిశ్రమ నాయకులకు మధ్య ఒప్పందం కుదిరింది.

ప్రస్తుతం రాష్ట్రంలో చేనేత పరిశ్రమ ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య పేరుకొని పోతున్న నిల్వలు. రాష్ట్రంలో పది కోట్ల రూపాయలకు పైగా ఖరీదుచేసే చేనేత వస్త్రాలు నిల్వవుండి పోయినట్టు అంచనా.

మొన్న హైదరాబాదులో కుదిరిన ఒప్పందం ప్రకారం ప్రాథమిక సహకార సంఘాల వద్ద నిల్వవున్న చేనేత వస్త్రాలను "ఆప్కో" సంస్థ కొనుగోలు చేస్తుంది. వస్త్రాల ఖరీదులో నూటికి 75 వంతుల ధనాన్ని అప్పటికప్పుడే చెల్లించివేస్తారు. మిగిలిన 25 వంతుల ధనాన్ని రొక్కంగా తీసుకొనడమో, లేక ఒక వారంరోజుల లోపల నూలు రూపంలో తీసుకొనడమో ప్రాథమిక సహకార సంఘాలవారు నిర్ణయించుకోవాలి.

ఒప్పందంలో ఇది ప్రధానమైన అంశం కాగా, మరికొన్ని చిన్న అంశాలపై కూడా అంగీకారం కుదిరింది. ముఖ్యమంత్రితో చర్చలలో పాల్గొన్న చేనేత పరిశ్రమ నాయకులు ఈ ఒప్పందం పట్ల తమ హర్షం వెలిబుచ్చడమే కాక, ఆందోళనను విరమించవలసిందిగా వివిధ ప్రాంతాలలోని చేనేత పారిశ్రామికులకు విజ్ఞప్తిచేశారు. తక్షణ సమస్యలు పరిష్కారం కాబోతున్నందున చేనేత పారిశ్రామికులు తమ సత్యాగ్రహాన్ని విరమించగలరని ఆశించవచ్చు.

అయితే, ఈ విధంగా చేనేత పరిశ్రమ సమస్యలను ఎప్పటికప్పుడు తాత్కాలిక ప్రాతిపదికపై పరిష్కరించడం మాత్రమే జరుగుతున్నది తప్ప శాశ్వత పరిష్కారానికి కృషి జరగకపోవడం విచారకరం. చేనేత పరిశ్రమ మిల్లుల పోటీని తట్టుకొనలేక పోవడం వల్లనే దానికి అన్ని సమస్యలు కలుగుతున్నాయి. పోటీని తట్టుకొనలేకపోయినంత మాత్రాన రంగం నుంచి నిష్క్రమించడం మంచిదని సూచించడానికి చేనేత పరిశ్రమ ఏదో చిల్లర మల్లర పరిశ్రమ కాదు. వ్యవసాయం తర్వాత ఎక్కువ మందికి జీవనోపాధి కల్పిస్తున్న పరిశ్రమ అదే. అయినప్పుడు దాని మనుగడను అది కొనసాగించడానికి తోడ్పడడమే కాక, పటిష్ఠంగా కొనసాగించడానికి తోడ్పడడం కూడా ప్రభుత్వ కర్తవ్యం.

చేనేతపరిశ్రమ ఉద్ధరణకు ప్రభుత్వాలు ఎన్ని చర్యలు తీసుకున్నప్పటికి, దాని సమస్యలు తిరిగి తిరిగి ఆవృత్తమవుతూనే వున్నాయి. ముఖ్యంగా మిల్లుల పోటీనుంచి చేనేతరంగాన్ని మన ప్రభుత్వాలు రక్షించలేకపోయాయి. వారికి చౌకగా, చాలినంతగా, నూలు, రంగులు మొదలైన వాటిని సమకూర్చాలి. వారి పెట్టుబడి అవసరాల నిమిత్తం సరసమైన రేట్లకు ఋణసౌకర్యాలు కల్పించాలి. కనీసం కొన్ని రకాల వస్త్రాల ఉత్పత్తిని చేనేత పరిశ్రమకు ప్రత్యేకించి కేటాయించాలి. మార్కెటింగ్ సౌకర్యాలను కల్పించాలి. కాని, ఈ ప్రాథమిక కర్తవ్యాల నిర్వహణలో ప్రభుత్వాలు ఇంతవరకు విజయం పొందలేకపోయాయి. ఈ పరిశ్రమ సమస్యలను సానుభూతితో అర్థం చేసుకొని శాశ్వత పరిష్కారోపాయాలను అమలు చేసిననాడు గాని చేనేత పరిశ్రమ మనదేశంలో వర్ధిల్లదేమో.

## సాయుధ పోరాటం నిలిపివేత

### కొండపల్లి సీతారామయ్య వర్గానికి చెందిన సి.పి.ఐ. (ఎం.ఎల్.) నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 23— శ్రీకొండపల్లి సీతారామయ్య వర్గానికి చెందిన సి. పి. ఐ. (మార్క్సిస్టు — లెనినిస్టు) వారు ఇక్కడ సమావేశమై, ప్రస్తుతానికి సాయుధ పోరాటాన్ని నిలిపివేయాలని తీర్మానించారు.

శ్రీమతి ఇందిరా గాంధి ప్రభుత్వానికి, జనతా ప్రభుత్వానికి ఆర్థిక, రాజకీయ విధానాలలో మౌలిక తేడా లేదని కూడా ఈ సమావేశం తీర్మానించింది.

ప్రజా సంఘాలన్నింటిని పునరుద్ధరించాలని. ఇదివరకు లేని కొత్త ప్రాంతాలకు ఈ సంఘాలను వ్యాపింపచేయాలని కూడా నిర్ణయించారు. నక్సలైట్లుగా పేర్కొనబడుతున్న అన్ని వర్గాలను సంఘటితపరచడమేకాక, ఒకే వ్యవస్థగా రూపొందించే ప్రయత్నం కూడా లక్ష్యంగా పెట్టుకున్నారు. యువజన విద్యార్థి సంఘాలలో కొత్త యువతరాన్ని సమీకరించి, తీవ్రవాదుల్ని రాజకీయంగా అభివృద్ధి చేయడానికి పూనుకోవాలన్నారు.

శ్రీ ముక్కు సుబ్బారెడ్డి తీర్మానపాఠాన్ని పత్రికలకు విన్న విడుదల చేశారు.

నక్సలైట్ కార్యకర్తలు ఇంకా జైళ్ళలో వుండడాన్ని బట్టి జనతాపార్టీ కూడా ఇతర బూర్జువా పార్టీల వంటిదేనని ఋజువు అయిందన్నారు.

అయితే, వ్యవసాయ విప్లవం కోసం అంతరాయం ఏర్పడినా, తిరిగి రైతాంగం ఆయుధాలు చేపట్టవలసిన అనివార్యస్థితికి తీసుకు రాబడినా. అందుకు పూర్తి బాధ్యత జనతా ప్రభుత్వానిదేనని కూడా వీరు స్పష్టం చేశారు.

# "ఎడ్యుకేషన్ బిల్లు" ఇక మూలపడినట్టేనా?

రెండేళ్ల మధ్య తగాదాలవల్ల హైద్రాబాదులోని ఒక ఎక్కడి పాఠశాల ఏ విధంగా పాడైపోయిందో, ఒకప్పుడు నూటికి తొంభై దాకా ఫలితాలుండి యిప్పుడు పది కూడా లేని పరిస్థితికి ఎలా దిగజారిపోయిందో వివరిస్తూ ఒక దినపత్రిక వెల్లడిచేసింది. అక్కడ హెడ్మాష్టరుకు, మేనేజిమెంటుకి తగాదా వుండడంవల్ల, ఆ హెడ్మాష్టరును ఎవ్వరూ జాతరు చెయ్యడం లేదట. ఇదంతా చూస్తున్న విద్యార్థులెవ్వరూ కూడా ఏ అధ్యాపకుడినీ లెక్కచేయడం లేదట. పరిస్థితులు కొంతకాలం ఇలాగే కొనసాగేటట్టయితే ఆ పాఠశాల మూతపడే ప్రమాదం లేకపోలేదట.

ఇదెంతో విచారించవలసిన విషయం. ఒకరికి, మరొకరికి పడకపోవడం, తగాదాలు, అసూయాద్వేషాలు పదిమంది పనిచేసే ప్రతిచోటా వుండేవే. కాని, ఇంకొకరితో ఎంతమాత్రం సంబంధం లేకుండా ఎవరి పని వారు చేసుకుపోవడానికి తగిన వాతావరణం వుంది. ఎంతో వివేకవంతులైన విద్యాధికులుండే విద్యా సంస్థలలో ఇటువంటి పరిస్థితి లేర్పడ్డం ఎవరూ సహించకూడనిది. ఉపాధ్యాయులు కూడా మానవమాత్రులే. అయినా, వారి ప్రవర్తన వల్ల ఆ విద్యా సంస్థలకు ఎంతటి అపకారం జరగడానికి అవకాశం వుందో అర్థం చేసుకోగల పరిస్థితిలో వారుండి కూడా అలా ప్రవర్తిస్తున్నారంటే అందరూ చాలా బాధపడవలసిన విషయం.

ఈ పాఠశాల విషయం మరీ అధ్వాన్న స్థితికి వచ్చింది కనుక బయటపడింది. ఇలా బయటపడకుండా ఇంతకంటె హీనస్థితిలో వున్న విద్యా సంస్థలు లెక్కలేనన్ని. కొన్నాళ్ళ క్రితం ఒక ప్రభుత్వ కళాశాలలో ప్రిన్సిపాలుకు, ఒక లెక్చరరుకు మధ్య తీవ్రమైన ఘర్షణ ఏర్పడింది. ఒకరి నొకరు బాహాటంగా చివరకు విద్యార్థుల ముందు కూడా దూషించుకోవడం ప్రారంభించారు. అంతవరకు ఎంతో క్రమశిక్షణతో, చక్కటి వాతావరణంలో నడుస్తున్న కళాశాల ఒక్కసారిగా పూర్తిగా చెడిపోయింది. ఆ లెక్చరరును అక్కడి నుంచి బదిలీ చేయించినా కూడా ఆ ప్రిన్సిపాలు మళ్ళీ పరిస్థితిని అదుపులోకి తీసుకురాలేకపోయారు. దానికి కారణం, అందరి దృష్టిలో ఆయన చులకనయిపోవడమే.

ఇలాగే ఒక ప్రైవేటు విద్యాసంస్థలో ప్రిన్సిపాలుకు, మేనేజిమెంటుకు మధ్య తగాదాలు వచ్చాయి. ఈ తగాదాలలో అధ్యాపకులు కొందరు ఇటు, కొందరు అటు చేరడంతో అక్కడ ఒక యుద్ధ వాతావరణం ఏర్పడింది మధ్యలో అక్కడ విద్యార్థులు పూర్తిగా నలిగిపోయారు. ఎంతో పైకి వస్తున్న కళాశాల రోడ్డునపడిపోయింది. చివరకు ఎవరూ కూడా ఏదీ చేయలేని పరిస్థితి ఏర్పడింది. ఇలాగే పరిస్థితులు మరికొంతకాలం కొనసాగేట్టయితే, ఆ కాలేజీ మూతపడక తప్పదేమో!

ఆ మధ్య మన రాష్ట్రంలోని ఒక పెద్ద యూనివర్శిటీలో రిజిస్ట్రారుకు, వైస్-ఛాన్సలరుకు మధ్య గొడవలు వచ్చాయి. అప్పటికి ఆ యూనివర్శిటీ మన దేశం మొత్తంలోనే క్రమశిక్షణకు పెట్టిన పేరు. అటువంటి వర్శిటీలో కూడా ఒకరినొకరు విద్యార్థుల ముందు కూడా తిట్టుకోవడం ప్రారంభించడంతో ఇద్దరూ చాలా చులకనయిపోయి, క్రమశిక్షణ పూర్తిగా దెబ్బతిని, అక్కడ అల్లకల్లోల పరిస్థితి ఏర్పడింది ఆ ఇద్దరూ కూడా యిప్పుడు అక్కడ లేకుండా పోయినా, మళ్ళీ ఆ యూనివర్శిటీ పూర్వపు ఔన్నత్యానికి రాలేదు.

ఇవన్నీ ఇలా వుండగా కొన్నిచోట్ల ఇంకొక రకమైన సమస్యలు వుండడం వల్ల అక్కడి వాతావరణం కలుషిత మవుతోంది. ఉదాహరణకు, ట్యూషన్లు చెప్పే అధ్యాపకుల మధ్య వైరభావం పెరిగి, విద్యార్థులను తమ దగ్గరకు రప్పించుకోవడానికి ఎంతైనా క్రిందికి దిగజారిపోయి ప్రవర్తించిన సంఘటనలు కోకొల్లలు. అవతలివాడికి ఏదీ రాదని విద్యార్థులముందే విమర్శిస్తే తాత్కాలికంగా కొంత ఉపయోగమేమైనా వుంటుందేమో కాని, క్రమేణా అలా తోటి అధ్యాపకుల్ని గురించి విమర్శించే వారంటే విద్యార్థులలోనే చులకన భావం ఏర్పడక తప్పదు. దీనికి ట్యూషన్లపల్ల కొంత మేలు కొందరికి జరుగుతున్నా, ఇటువంటి అనర్థాలకి దారి తీయగల ప్రమాదంవుండటంవల్ల, మంచి కంటె ఎక్కువ చెడే జరగడానికి అవకాశాలు వున్నాయి.

విద్యా సంస్థలలో వున్నంతటి స్వేచ్ఛ, స్వాతంత్ర్యం మరెక్కడా కూడా లేదు. ఎవరి పనివారు, వారికి చేతనైనంతగానుగాని మరొకరితో సంబంధంలేకుండా చేసుకుపోవడానికి ఇక్కడున్న స్వేచ్ఛ మరెక్కడా కూడా లేదు. పై నుంచి క్రిందివరకు అందరూ చేసేపని ఒక్కటే. స్కూల్లో హెడ్మాష్టరు, కాలేజీలో ప్రిన్సిపాలు సమానుల మధ్య మొదటివారు. అందరికీ కొంచెం ఇంచుమించు ఒకే క్వాలిఫికేషన్లు వుంటాయి. ఎటొచ్చీ కొందరు ముందు, కొందరు వెనక. ఇంతే తేడా. ఇది గుర్తించి అందరూ వ్యవహరించినచోట అంతా సవ్యంగా జరిగిపోతుంది అలా చేయనిచోట అడుగడుగునా అన్నీ సమస్యలే. మరొక డిపార్టుమెంటు ఏదీ తీసుకున్నా కింది నుంచి పై దాకా వివిధ రకాలైన పనులు చేస్తూ, ఎన్నో లేదాలు అర్హతలలో, క్వాలిఫికేషన్లలో వుంటారు. రెవిన్యూ డిపార్టుమెంటులో రెవిన్యూఆఫీసరు దగ్గర్నుంచి కలెక్టరు వరకు రకరకాలైన బాధ్యతలలో కూడిన పోస్టులు చాలా వుంటాయి. అక్కడి ఒకరికింద మరొకరు పనిచేయడం అంటే నిజంగా ఎంతో స్పష్టంగా వారి మధ్య వ్యత్యాసం అన్ని విషయాలలోను కనపడుతుంది. కొంచెం ఇంచుమించు ఇటువంటి మనస్తత్వం పెంపొందడానికి వీలుగా కళాశాలలో లెక్చరరుకీ, హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంటుకీ మధ్య వ్యత్యాసం వుండడం మంచిది కాదని యు.జి.సి. అందర్నీ ఒక క్యాడర్‌లోకి తీసుకురావడం జరిగింది. ఇది ఆ హెడ్స్ తప్ప అందరూ హర్షించారు కూడా.

ఇటువంటి అనేకమైన అనర్థాలు తొలగించాలనే ఉద్దేశ్యంతో ఎడ్యుకేషన్ బిల్లును ఒకదాన్ని ప్రవేశపెట్టాలని ఎంతో కాలం నుంచి ప్రయత్నిస్తున్నా, ప్రభుత్వం ఎందుకో చేయలేకపోతున్నది. పైనుకి దీనికిఎటువంటిలవత్తర కారణాలువున్నాయో తెలియదు. కాని, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు దీనివల్ల చాలా మేలు కలుగగలదన్న ఆశ కొందరికైనా వుంది. ఇకనైనా ఆలస్యం చేయకుండా త్వరలోనే ఈ బిల్లును ప్రవేశపెట్టి చాలా సమస్యల్ని పరిష్కరించవూనుకొనడం అందరికీ శ్రేయస్కరం.

—శ్రీ అండవిల్లి సత్యనారాయణ

## మనవిద్యారంగం

# భయ, సంశయాలు విడనాడాలని ఈశాన్య రాష్ట్రాలకు ప్రధాని ఉద్బోధ

షిల్లాంగ్, ఆగస్టు 23— "వరాధీనత నుంచి జనించే" భయ సంశయాలను విడనాడ గలిగేందుకై ఈశాన్య మండలంలోని ప్రతి రాష్ట్రం స్వయంపోషకం, పటిష్ఠం కావడం అవసరమని ప్రధాని శ్రీ మొరార్జీ ఉద్బోధించారు.

నిన్న ఇక్కడ ఈశాన్య జోనల్ కౌన్సిల్ సమావేశంలో ప్రసంగిస్తూ స్వయం పోషకత్వం ప్రాంతీయాభివృద్ధి ప్రణాళికలకు ప్రధానాశయంగా వుండాలని. ఈ ప్రాంతంలోని రాష్ట్రాలకు సహాయం చేయడానికి కేంద్రం సంసిద్ధంగా వున్నదని ప్రధాని అన్నారు.

విభిన్న ప్రాంతాల ప్రయోజనాల మధ్య ఏర్పడే వివాదాలను పరస్పర సహకారం ద్వారా పరిష్కరించుకోవాలని ఆయన అన్నారు.

మొత్తం దేశాన్ని దృష్టిలో వుంచుకోవాలని. దేశం ఎదుర్కొంటున్న అసంఖ్యాక సమస్యలను అవగాహనచేసుకోవాలని ఆయన అన్నారు.

"దేశభక్తి భావన మీ స్వగ్రామంతో ప్రారంభమై క్రమేణా జిల్లాకు, ప్రాంతానికి, తుదకు మొత్తం దేశానికి విస్తృతం కావాలి" ప్రధాని అన్నారు.

నగర జీవితం, కార్యాలయాలలో ఉద్యోగాలపై మోజుపడవలదని. గ్రామాలకు పోవలసిందని విద్యార్థులకు ఆయన ఉద్బోధించారు. విద్యావంతులైన యువజనులకు ఆకర్షణీయం అయ్యేట్టుగా గ్రామీణ జీవితాన్ని అభివృద్ధిచేయాలని ఆయనఅన్నారు.

జనతా కౌన్సిల్ అధ్యక్షుడు శ్రీ ఎల్. పి. సింగ్ మాట్లాడుతూ ప్రాంతీయాభివృద్ధికై జరుగుతున్న కృషిని వివరించారు.

### జనతా పార్టీ వినతిపత్రం

అస్సాంలోని శ్రీ శరత్‌చంద్ర సిన్హా మంత్రివర్గంపై వున్న అవినీతి ఆరోపణను కేంద్రం విచారించగలదని తనను కలుసుకొన్న అస్సాం జనతా పార్టీ నాయకులకు ప్రధాని హామీ ఇచ్చినట్టు తెలుస్తున్నది.

రాష్ట్రంలో పరదేశ నిరోధానికి దీర్ఘకాల చర్యలను సూచిస్తూ జనతా పార్టీ ప్రతినిధివర్గం ప్రధానికి వినతిపత్రం సమర్పించారు.

### జయప్రభ స్మారక ఆసుపత్రి

పాట్నా :—శ్రీ జయప్రకాశ్ నారాయణ్ సతి స్వర్గీయ ప్రభావతిదేవి పేరిట నిర్మించతలపెట్టిన జయప్రభ ఆసుపత్రి. వైద్య పరిశోధనా సంస్థకు ప్రధాన పోషకుడుగా వుండడానికి ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ అంగీకరించారు.

పాట్నా మెడికల్ కాలేజీ ప్రొఫెసర్ డాక్టర్ సి.పి. ఠాకూర్ ఈ విషయం తెలిపారు.

అఖిల భారత వైద్య పరిశోధనా సంస్థ తరహాలో ఈ సంస్థను నెలకొల్పాలని సంకల్పించినట్టు ఆయన వివరించారు.

# నేర పరిగణనకు ఫిర్యాదుకు మించి సాక్ష్యం అనవసరం

## —"కిస్సా కుర్సీకా" కేసులో ప్రభుత్వ వాదన

న్యూఢిల్లీ, ఆగస్టు 23— కేవలం పోలీసు ఫిర్యాదు ఆధారంగానే నేరం జరిగినదనే నిర్ణయానికి మేజిస్ట్రేట్ రావచ్చునని ఢిల్లీ హైకోర్టులో ప్రభుత్వ న్యాయవాది శ్రీఎస్. కె. మెహతా నిన్న తమ వాదనలో పేర్కొన్నారు.

"కిస్సాకుర్సీకా" కేసు విచారణను రద్దుచేయాలని కోరుతూ నిందితులు దాఖలు చేసుకొన్న దరఖాస్తుపై జస్టిస్ యోగేశ్వర దయాళ్ కోర్టులో వాదిస్తూ, నేరం జరిగినట్టు గుర్తించి సమన్లు లేక, వారంట్లు జారీచేయడానికి ఆదనంగా సాక్ష్యం అవసరం లేదని శ్రీ మెహతా అన్నారు.

"కిస్సాకుర్సీకా" చిత్రం అంతర్జాతీయం కావడంలో క్రిమినల్ కుట్ర జరిపారని కేంద్ర మాజీ మంత్రి వి.సి.శుక్లా, సంజయ్ గాంధి తదితరులపై కేసుపెట్టడం జరిగింది, ఆ కేసు విచారణ రద్దు చేయాలని శుక్లా, సంజయ్‌గాంధి దరఖాస్తులు పెట్టుకున్నారు.

పోలీసు ఫిర్యాదును ఆధారంచేసుకొని మేజిస్ట్రేట్ వ్యవహరించడమంటే ఒక ప్రభుత్వోద్యోగి తనవిధినిర్వహణక్రమంలో చర్య గైకొన్నారని, దానిని సంశయించడానికి హేతువులేదని భావించడంగా న్యాయవాది పేర్కొన్నారు. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లోని సెక్షన్ 200 ప్రకారం ఇతర సాక్ష్యాధారాలు అవసరంలేదని. నేరం జరిగినట్టు తగినంతగా సాక్ష్యం వున్నదని లేక అనుమానించడానికి ఆస్కారం వున్నదని మేజిస్ట్రేట్ భావిస్తే దాలునని ఆయన వివరించారు.

కోర్టు సమన్లు జారీచేయడానికి మేజిస్ట్రేట్ కారణాన్ని వివరిస్తూ ఆర్డర్ జారీ చేయనవసరం లేదని ఆయన అన్నారు.

నిందితులను అరెస్టుచేసి తన ఎదుట హాజరుపరచాలని ఉత్తర్వుచేయకలిగి వుండి కూడా మేజిస్ట్రేట్ సమన్లుమాత్రమే జారీ చేశారని న్యాయవాది అన్నారు తమ క్లయింటు హైకోర్టు నుంచి యాంటిసిపేటరీ బెయిల్ పొందినట్లు సంజయ్‌గాంధి న్యాయవాది శ్రీ కె.ఎల్. అరోరా పేర్కొన్నారు.

శ్రీ మెహతా తమవాదన కొనసాగిస్తూ మేజిస్ట్రేట్ యోచించి నిర్ణయానికి రాలేదనడానికి ఆధారంలేదని. నిందితుల అరెస్టుకై పోలీసులు కోరగా సమన్లు మాత్రమే జారీ చేయడం ఆయన యోచించారన్నదానికి నిదర్శనమని అన్నారు.

# శ్రీ భీమ్‌రెడ్డి హత్యపై రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ ఖండన

(ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 20— మహబూబ్‌నగర్ జిల్లా కొల్లాపూర్ తాలూకా, కేతపల్లికి చెందిన శ్రీ టి. భీమ్‌రెడ్డిని స్థానిక భూస్వాములు దారుణంగా చేసిన హత్యను రాష్ట్ర కమ్యూనిస్టుపార్టి మొన్న ఒక ప్రకటనలో ఖండించింది.

స్థానిక భూస్వాములతో భూమి తగాదాలు వున్న హరిజనులకు శ్రీ భీమ్‌రెడ్డి సన్నిహితుడని. అతనిని దారుణంగా చంపారని వారు పేర్కొన్నారు. శ్రీ భీమ్‌రెడ్డి తన గ్రామంనుంచి ఒక ప్రైవేట్ సర్వీసు బస్సులో కొల్లాపూర్ వెడుతూ, మధ్యదారిలో ఆయన బస్సు దిగగా, అదే బస్సులో శ్రీ భీమ్‌రెడ్డిని అనుసరిస్తున్న హంతకులు హఠాత్తుగా దాడిచేసి అతనిని చంపారని వారు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# జన వాక్యం

## విద్యుచ్ఛక్తిశాఖ కార్మికుల పి. ఎఫ్.

విద్యుచ్ఛక్తి కార్మికులకు ఇ. పి. ఎఫ్. స్కీమ్ 1952 నుంచి అమలులో వున్నది. ప్రతి సంవత్సరం ప్రావిడెంట్ ఫండ్ కమిషనరు ఆకౌంట్ల వివరాల పత్రాలను పంపవలసి వున్నది కాని అలా పంపడంలేదు. కార్మికులు కమీషనరుతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరపలేదు. ఒకవేళ ఎవరైనా జరిపినా అరీగతీ వుండదు.

ఆఫీసర్లు కార్మికుని వేతనంలో ఎనిమిది శాతం ప్రావిడెంట్ ఫండ్ భాతా కింద తగ్గించడమే కాని వాటి లెక్కల వివరాలను పట్టించుకోవడం లేదు.

కార్మికులు రిటైర్ అయిన అరు నెలలకు కాని వారి ప్రావిడెంట్‌ఫండ్ మొత్తం రావడంలేదు. లెక్కలు సరిగా లేకపోయినప్పటికి గత్యంతరం లేక కార్మికులు ప్రావిడెంట్‌ఫండ్ కమిషనరు ఇచ్చినంత మేరకు తీసికొనవలసినదే. దీనివలన ఎంతోమంది విద్యుచ్ఛక్తి కార్మికులు వేలకు వేల రూపాయలను నష్టపోతున్నారు.

కొల్లా వెంకటేశ్వరరావు
ఉయ్యూరు, కృష్ణాజిల్లా

## నాగార్జున విశ్వ విద్యాలయంవద్ద అన్ని బస్సుల నిలుపుదల

నాగార్జున విశ్వవిద్యాలయం గుంటూరు-విజయవాడ పట్టణాలకు మధ్య నందూరు వద్ద రూపురేఖలను దిద్దుకుంటున్నది. ఈ విశ్వవిద్యాలయానికి వద్ద ఎక్స్‌ప్రెస్, ఫాస్ట్ ప్యాసింజర్ బస్సులు ఆగవు. విజయవాడ నుంచి, గుంటూరు నుంచి విశ్వవిద్యాలయానికి వచ్చే విద్యార్థులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.

ప్యాసింజరు బస్సులకుకూడా ఆర్.టి.సి. వారు నాగార్జున విశ్వవిద్యాలయం వద్ద స్టేజీని నిర్ణయించలేదు. ఫలితంగా ఎక్కువ ఛార్జీ ఇచ్చుకోవలసివస్తున్నది. విజయవాడ నుంచి మంగళగిరికి 80 పైసలు చార్జి వుండగా మంగళగిరినుంచి నాలుగు మైళ్ళ దూరమైనా లేని నాగార్జున విశ్వవిద్యాలయానికి 140 పైసలను వసూలుచేస్తున్నారు. ఇది చాలా అన్యాయమైన విషయం. విశ్వవిద్యాలయాన్ని స్టేజిగా నిర్ణయించకపోవడం వల్ల వచ్చిన ఇబ్బంది ఇది.

రేడియోస్టేషన్‌కు సమీపానవుండే కాశీబాబా ఆశ్రమానికి ఎక్స్‌ప్రెస్ బస్సులస్టాపు ఇచ్చారు. విశ్వవిద్యాలయంవద్ద ఎక్స్‌ప్రెస్ బస్సులను ఆపడంలేదు. కనీసం ఫాస్ట్ పాసింజర్‌లనుకూడా ఆపడంలేదు. ఆర్.టి.సి. వారికి విశ్వవిద్యాలయం ఒక ఆశ్రమం కంటే ప్రముఖమైన విషయంగా కనిపించకపోవడం శోచనీయం.

నాన్‌స్టాప్ మినహా తక్కిన బస్సులన్నీ విశ్వవిద్యాలయంవద్ద ఆగేట్టు వెంటనే ఆర్.టి.సి.వారు తగిన ఏర్పాట్లు చేస్తారని ఆశిస్తున్నాము.

ప్రతి రోజు విశ్వవిద్యాలయానికి వేలాది మంది రాకపోకలను కొనసాగిస్తున్నారనే విషయాన్ని ఆర్.టి.సి వారు గుర్తించి వెంటనే త్వరగా ఏర్పాటుచేస్తే అంత మంచిదని అభ్యర్థిస్తున్నాము.

వి. లక్ష్మణరెడ్డి,
మరి ఆరుగురు విద్యార్థులు

## ఇళ్ళ అద్దెల అదుపుకు చర్యలు

పట్టణాలలో అద్దెకు ఇళ్ళు దొరకడం చాల కష్టంగా వున్నది.

ఎలాంటి సౌకర్యయోగ్యం కానివి, ప్రాథమిక సౌకర్యాలు కనీసం లేని చిన్న చిన్న ఇళ్ళకు కూడా విపరీతమైన అద్దెలను వసూలు చేస్తున్నారు.

ఇళ్ళ అద్దెలను అప్రతిహతంగా పెంచుతూనేవున్నారు. ఇదేమిటి అని అడిగితే ఇల్లు ఖాళీచేయవలసిందే. అద్దెకు వుండే వారి ఆగచాట్లు వర్ణనాతీతం.

సంపాదనలో ఎక్కువభాగం ఇళ్ళఅద్దెల రూపేణా పోతున్నది. ఫలితంగా పేదవర్గాలు, పారిశ్రామికవర్గాలు, అల్పాదాయవర్గాలవారి పరిస్థితి అస్తవ్యస్తంగా కొనసాగుతూ అనేక కష్టాలకు వారు గురవుతున్నారు.

పరిస్థితులు ఇంతగా విషమిస్తున్నప్పటికీ ఇంటి యాజమాన్య వర్గాలపై ప్రభుత్వం ఎలాంటి చర్య గైకొనకపోవడం విస్మయాన్ని కలిగిస్తున్నది.

ఇళ్ళ అద్దెలను అదుపుచేసే పర్యవేక్షాధికారులు మేల్కొని ప్రజలపట్ల వారికి వున్న బాధ్యతలను బాధ్యతాయుతంగా నిర్వర్తించేందుకు కృషి చేయవలెనని కోరుతున్నాను.

ఏ యే ప్రాంతాలలో, పేటలలో ఏ యే ఇళ్ళకు ఎంత అద్దె వుండవలెనో నిర్ణయించి సౌకర్యాలనుబట్టి, సౌలభ్యాలనుబట్టి అద్దెలను నిర్ణయించి, అద్దెలను రికీదులు విధిగా ఇచ్చే విధానాన్ని ప్రవేశపెట్టి ఇళ్ళ యజమానుల అక్రమ ధనార్జనను అద్దెవాసులను విముక్తి చేయివలెనని కోరుతున్నాను

సంబంధిత అధికారులు దీనిని తక్షణ కార్యక్రమంగా గుర్తించి సకాలంలో సకల చర్యలను గైకొనవలెనని కోరుతున్నాను.

ఎన్. హెచ్. విల్సన్,
రెడ్‌హిల్స్, హైదరాబాద్-4.

| 1977 ఆగస్టు 24 బుధవారం | 1977 ఆగస్టు 25 గురువారం |
|---|---|
| శ్రీ పింగళ నామ సంవత్సర శ్రావణ శు॥ దశమి: ఉ॥ 11-24 మూల: రా॥ 10-08 వర్జ్యం: రా॥ 8-39 నుంచి 10-09 వరకు | శ్రీ పింగళ నామ సంవత్సరే శ్రావణ శు॥ ఏకాదశి: ఉ॥ 9-00 పూర్వాషాఢ: రా॥ 8-37 వర్జ్యం: ఉ॥ 7-19 నుంచి 8-49 వరకు |

## చిత్రసీమ

# సరస్వతి నాట్యానికి ముగ్ధుడైన కళోపాసకుడు

సరస్వతి నాట్యం పూర్తి చేసి వచ్చి గ్రీన్ రూమ్‌లో మేకప్ తీసేసుకుంటోంది. ఇంటలో గోపాల్ లోపలకు వచ్చి "కంగ్రాట్యులేషన్స్, మైడియర్ మయూరీ!" అన్నారు.

"మా అక్క పేరు సరస్వతి, మయూరి కాదు!" అన్నది ప్రక్కనే వున్న లత.

"అఫ్‌కోర్స్. నాకు తెలుసు! కానీ....ఇప్పుడు సరస్వతి కాదు. నాట్య సరస్వతి. నాట్యమయూరి!" అన్నారు గోపాల్.

"ఇంద్ర ధనుస్సు"లో శారద, కృష్ణ

"ఆమె సరస్వతి చెల్లెలు" అంటూ లతను పరిచయం చేశారు వాల్‌మెన్ చంద్రయ్య.

"నాట్య సరస్వతి చెల్లెలంటే సంగీత సరస్వతి అయి వుంటారే" అన్నారు గోపాల్.

"ఐనకలాంటి సరస్వతి లేమీలేవండీ! నా పేరు లత" అన్నది వెంగ్యంగా.

గోపాల్ సరస్వతి వైపు తిరిగి "మీ నాట్యానికి మణిహారాలు విసిరేయలేకపోయినా మనీపర్స్‌లో వున్నంత వరకు సమర్పించుకుంటాను. స్వీకరించండి!" అంటూ పర్స్ ఇవ్వబోయాడు.

"మీ కళాభిమానాన్ని డబ్బులో కొలిచి, కళనే అవమానించకండి! మీరే వుంచుకోండి" అన్నది లత కోపంగా.

"నో....నో....నో! ఇది కొలతకాదు. విలువకట్టని మీ కళకు విలువ కట్టడమూకాదు. ఇది కేవలం నా పాపన. మీలోని కళామతల్లికి నా కైమోడ్పు. ప్లీజ్... కాదని నన్నవమానించకండి" అన్నాడు గోపాల్. "కట్! ఓకే" అన్నారు దర్శకుడు బాపయ్య.

లతగా శారద, సరస్వతిగా కాంచన, గోపాల్‌గా రాజబాబు. చంద్రయ్యగా ప్రభాకరరెడ్డి నటించిన ప్రైవేటు పేరు ఉదయలక్ష్మి ఆర్ట్ పిక్చర్స్ "ఇంద్ర ధనుస్సు" వర్ణచిత్రంలోనిది.

జాన్సన్ మాటలు, కె. వి. మహదేవన్ సంగీతం. భాస్కరరావు ఛాయాగ్రహణం నిర్వహించిన ఈ చిత్రానికి నిన్నటినేని సుధాకర్, సుబ్బారాయుడు నిర్మాతలు. సెప్టెంబరులో లక్ష్మీఫిల్మ్స్ ద్వారా ఈ చిత్రం విడుదల కానున్నది.

—మిక్కిలినేని జగదీష్‌బాబు

## కొత్త ఇతివృత్తం పుస్తకాలు

# శ్రీమతి గాంధి వ్యక్తిత్వం

శ్రీమతి ఇందిరా గాంధి అభిమానులు వ్రాసిన పుస్తకం కనుక ఈ రచనకు ప్రత్యేకత వుంది. సంతాపపూర్వకం

# ప్రకటన

## నాగార్జున విశ్వవిద్యాలయం
## నాగార్జుననగర్

NU/Estt/77-78 Dt 18-8-1977

నాగార్జున విశ్వవిద్యాలయంలో దిగువ నీయబడిన ఉద్యోగములకు నిర్ణీతమైన పారములలో రిజిస్ట్రార్‌వారికి 19 సెప్టెంబర్ 1977లోగా చేరునట్లు దరఖాస్తులు కోరబడుచున్నవి. ప్రతి దరఖాస్తుతో రిజిస్ట్రార్ నాగార్జున యూనివర్సిటీ, నాగార్జుననగర్ 522 510 (ఎ. పి.) వారి పేరు రు 10/లకు డిమాండు డ్రాఫ్టు లేదా క్రాసు చేయబడిన ఇండియన్ పోస్టల్ ఆర్డర్ జతచేయబడాలి.

| పట్టికలు | ప్రొఫెసర్లు | రీడర్లు | లెక్చరర్లు |
|---|---|---|---|
| 1. ఎకనామిక్స్ | — | 2 | 1 |
| 2. మేథమెటిక్స్ | — | 2 | 1 |
| 3. ఇంగ్లీషు | — | 1 | 1 |
| 4. కామర్సు | — | 2 | 2 |
| 5. అర్కియాలజీ | — | 1 | 1 |
| 6. తెలుగు | — | 2 | 2 |
| 7. ఫిజిక్స్ | — | — | 1 |
| 8. కెమిస్ట్రీ | — | 1 | — |
| 9. బోటనీ | — | 1 | — |
| 10. జూఆలజీ | 1 | 1 | — |

ఇతర ఉద్యోగాలు :—

1) డిప్యూటీ లైబ్రేరియన్ 1
2) ఫిజికల్ డైరెక్టర్ 1
3) కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ 1
4) అసిస్టెంటు రిజిస్ట్రార్స్ 2

జీతపు స్కేలు:-

ప్రొఫెసర్: రు. 1,500-60-1, 800-100-2,000.
అసోసియేట్ : 125/2 – 2,500.
రీడర్ : రు. 1 200-50-1,300-60-1,900.
లెక్చరర్ : రు. 700-40-1,100-50-1,600.
డిప్యూటీ లైబ్రేరియన్ : రు. 700-50-1,250.
ఫిజికల్ డైరెక్టర్ : రు. 400-40-800-50-950.
కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్: రు. 700-50-1,250
అసిస్టెంటు రిజిస్ట్రార్ : రు. 400-40-800-50-950.

అర్హతలు :

ఎ) ప్రొఫెసర్లు మరియు రీడర్లు

ముఖ్యమైనవి : 1) ఆ సబ్జక్టులో భారతీయ విశ్వవిద్యాలయంయొక్క మొదటి లేదా హైసెకండ్‌క్లాసు మాస్టర్ డిగ్రీ కలిగివుండాలి. లేదా ఆ సబ్జక్టులో విదేశీ విశ్వవిద్యాలయం నుంచి పొందిన సమాన అర్హత.

2) డాక్టరేట్ స్థాయి యొక్క ఒక రీసెర్చి డిగ్రీ లేదా ఆ సబ్జక్టులో ఉన్నత ప్రమాణములుగల పబ్లిక్డ్ వర్కు.

3) హానర్స్ లేదా పోస్టు గ్రాడ్యుయేట్ తరగతులకు బోధించే అనుభవం ఇది ప్రొఫెసర్లకైతే పది సంవత్సరాలుండాలి/రీడర్లకైతే ఆయిదు సంవత్సరాలుండాలి. రెండు ఉద్యోగములకు గైడింగ్ రీసర్చి అనుభవం కావాలి.

కోరదగినవి:- దిగువ నీయబడిన స్పెషలైజేషన్లు కోరబడుతున్నవి.

ఎకనామిక్స్ : ఒక రీడర్ ఉద్యోగమునకు మేథమెటికల్ ఎకనామిక్స్.

మేథమెటిక్స్ : 1) ఒక రీడర్ ఉద్యోగమునకు వంక్షనల్ ఎనాలిసిస్.

2) రెండవ దానికి కాంప్లెక్స్ ఎనాలిసిస్ లేదా ఆల్‌జీబ్రిక్ జామెట్రీ

ఇంగ్లీషు : రీడర్ ఉద్యోగమునకు బ్రిటిష్ లిటరేచర్ లేదా ఇంగ్లీషులో ఇండియన్ లిటరేచర్ లేదా కామన్వెల్తు లిటరేచర్ లేదా లిటరరీ క్రిటిసిజమ్.

కామర్సు : 1) ఒక రీడర్ ఉద్యోగమునకు పర్సనల్ మేనేజిమెంట్ మరియు ఇండస్ట్రియల్ రిలేషన్స్.

2) రెండవ ఉద్యోగమునకు ఎడ్వాన్స్‌డ్ బ్యాంకింగ్ మరియు మానిటరీ వాలనీ లేదా ఇండస్ట్రియల్ ఎకనామిక్స్.

అర్కియాలజీ: రీడర్ ఉద్యోగమునకు బౌద్ధమతం స్పెషల్ రిఫరెన్స్‌లో ఇండియన్ ఆర్ట్ మరియు అర్కిటెక్చర్.

తెలుగు: 1) ఒక రీడర్ ఉద్యోగమునకు గ్రమటికల్ థియోరీస్.

2) రెండవ రీడర్ ఉద్యోగమునకు లింగ్విస్టిక్స్.

కెమిస్ట్రీ :- ఇనార్గానిక్ లేదా ఫిజికల్ లేదా ఫిజికల్ ఆర్గానిక్ కెమిస్ట్రీ.

బోటనీ :- డెవలప్‌మెంటల్ మార్ఫాలజీ.

జూఆలజీ :- ప్రొఫెసర్ ఉద్యోగము కొరకు లిమ్నాలజీ రీడర్ ఉద్యోగమునకు ఫిజియోలజీ/ఫిషరీస్/లిమ్నాలజీ/పైటాలజీ

బి) లెక్చరర్లు :—

ముఖ్యమైనవి :- 1) భారతీయ విశ్వవిద్యాలయమునకు చెందిన కనీసం మొదటి లేదా రెండవ తరగతి మాస్టర్ డిగ్రీ లేదా విదేశీ విశ్వవిద్యాలయం నుండి పొందిన సమాన అర్హత.

2) రీసర్చి డిగ్రీ లేదా రీసర్చి పబ్లికేషన్లు యొక్క మంచి రికార్డు.

కోరదగినవి :—

1) తెలుగు :- 1) ఎమ్. ఎ (సంస్కృతం)/కంపారిటివ్ లిటరేచర్/విద్యా ప్రవీణ/భాషా ప్రవీణ.
2) ఎమ్ ఎ. (తెలుగు) గుర్తించబడిన విశ్వవిద్యాలయంకు చెందిన I లేదా II తరగతి.
3) తెలుగులో పి. హెచ్. డి.కు ప్రాముఖ్యత.

2) అర్కియాలజీ:- ఎపిగ్రఫీ లేదా న్యూమిస్మాటిక్స్ లేదా ఎన్షియాన్ మెంటల్ ఆర్కియాలజీలో స్పెషలైజేషన్.
ఎమ్ ఫిల్ లేదా పిహెచ్.డి డిగ్రీ లేదా ముద్రింపబడిన పని బుజువు మరియు ఫీల్డు పనిలో నైపుణ్యం యొక్క పత్రము.

సి) డిప్యూటీ లైబ్రేరియన్ :

ఎ) ఎమ్. ఏ/ఎమ్. ఎస్‌సి./ఎమ్. కాం. మొదటి లేదా రెండవతరగతి మరియు B. Lib సైన్సులో మొదటి లేదా రెండవతరగత లేదా లైబ్రరీసైన్సులో డిప్లొమా. M. Lib సైన్సుడిగ్రీ ప్రాముఖ్యత నీయబడే అర్హతఅవుతుంది.

బి) లైబ్రేరియన్‌గా లేదా లైబ్రరీలో బాధ్యతగల వృత్తిపై ఉద్యోగిగా కనీసం 5 సంవత్సరాల అనుభవం.

సి) మంచి విద్యార్థులకు మరియు పబ్లికేషన్స్‌లో రీసర్చి అనుభవం.

డి) ఫిజికల్ డైరెక్టర్ : —

ఎ) ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో మాస్టర్స్ డిగ్రీ లేదా ఆర్ట్సు/సైన్సు మొదలగు వాటిలో మాస్టర్స్ డిగ్రీతో ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో పోస్టుగ్రాడ్యుయేట్ డిప్లొమా.
ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో మాస్టర్స్ డిగ్రీగల వ్యక్తులకు ప్రాముఖ్యత నీయబడుతుంది.

బి) విశ్వవిద్యాలయం స్థాయిలో క్రీడలు మరియు ఆటలు నిర్వహించుటలో కనీసం 5 సంవత్సరాల అనుభవం. అంతర్ విశ్వవిద్యాలయాలు మరియు దేశ దేశవాయి ఆటల స్థాయివరకు నైపుణ్యత.

ఇ) కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ :—

ఎ) ఏదేని విశ్వవిద్యాలయంయొక్క మొదటి లేదా రెండవ తరగతి డిగ్రీ లేదా దానికి సమానమైనది.

బి) నిర్వహణస్థాయిలో 5 సంవత్సరాలపాటు అనుభవం లేదా అసిస్టెంటు రిజిస్ట్రార్లు/అసిస్టెంటు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ లేదా సైనాన్సులుగా 5 సంవత్సరాలపాటు అనుభవం.

ఎఫ్) అసిస్టెంటు రిజిస్ట్రార్లు:

ఎ) ఏదేని విశ్వవిద్యాలయంయొక్క మొదటి లేదా రెండవ తరగతి డిగ్రీ లేదా దానికి సమానమైనది.

బి) నిర్వహణ స్థాయిలో 3 సంవత్సరాలపాటు అనుభవం లేదా ఆఫీసు నూవరం లెవెంటుగా 5 సంవత్సరాలపాటు అనుభవం.

గమనిక:- 1) పరాసరి నియామకమునకు అర్హతగల ఇంటర్నల్ అభ్యర్థులు కూడా దరఖాస్తు చేయవచ్చును.

2) ఇదివరకటి ప్రకటన నెం NU/TS/76-77 ది 1-9-1976 పై దరఖాస్తు చేసిన వారు దరఖాస్తు చేయనవసరం లేదు. ఏదేని ప్రత్యేకమైన అదనపు సమాచారము ఇవ్వగలరు.

3) ప్రభుత్వ నిబంధనల ప్రకారం లెక్చరర్ ఉద్యోగములకు మరియు నాన్-టీచింగ్ నిబ్బందికి, షెడ్యూలు కులాలు, షెడ్యూల్డు జాతులు మరియు వెనుకబడిన తరగతులకు చెందిన వారికి రిజర్వు కొనబడినవి.

నిర్ణీత పారములుగల దరఖాస్తు కొరకు అభ్యర్థనలు రిజిస్ట్రార్, నాగార్జున యూనివర్సిటీ. నాగార్జుననగర్ వారికి పంపవచ్చును. అభ్యర్థనలో స్వంతచిరునామాగల మరియు స్టాంపులు అంటించిన కవరు మరియు రిజిస్ట్రార్. నాగార్జున యూనివర్సిటీ నాగార్జుననగర్ పిన్: 522510(ఎ. పి)వారి పేర ఒకరూపాయకు డిమాండ్ డ్రాఫ్టు లేదా క్రాసుచేయబడిన ఇండియన్ పోస్టల్‌ఆర్డర్ జతచేయాలి.

పైన నివ్వబడిన ఏదైనా లేదా అన్ని ఉద్యోగములు భర్తీ చేయుట లేదా చేయుట పోవు హక్కు విశ్వవిద్యాలయంచే రిజర్వు చేసుకొనబడినది

యూనివర్సిటీ కార్యాలయము,
నాగార్జున నగర్
ఆగస్టు 18, 1977

(సం) కిలారు శ్రీమన్నారాయణ
రిజిస్ట్రార్.

# కోస్తా జిల్లాలలో పరిశ్రమల ఏర్పాటుపట్ల బెంగాల్ పారిశ్రామికవేత్తల ఆసక్తి

విశాఖపట్నం, ఆగస్టు 23— ఆంధ్రప్రదేశ్ ఉత్తర కోస్తాలో పరిశ్రమలు ఏర్పాటుచేయడంపట్ల పశ్చిమబెంగాల్‌కు చెందిన పారిశ్రామిక వేత్తలు ఆసక్తి చూపుతున్నారు.

ఆ ప్రాంతంలో యూనిట్లు ఏర్పాటుకు యిప్పటికే పలుగురు దరఖాస్తులు పెట్టారు.

విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలలో యిటీవల పరిశ్రమల ఏర్పాటుకు ముమ్మరంగా ప్రచారం కొనసాగించిన రాష్ట్ర ఆర్థికసహాయసంస్థ శ్రీకాకుళం జిల్లాలోని జనవసార మిల్లులకు అవసరమైన రబ్బరురోల్స్, రిమ్ములు తయారు చేయడానికి ఒక యూనిట్ ఏర్పాటుకై కలకత్తాకు చెందిన ఒక పారిశ్రామికవేత్త దరఖాస్తు పెట్టినట్టు కనుగొన్నది.

విశాఖపట్నం జిల్లాలో స్విచ్‌గేర్లు, వంపుసెట్లు, స్టీల్ కాస్టింగ్‌లు తయారు చేయడానికి ఫ్యాక్టరీల ఏర్పాటుకై కలకత్తాకు చెందిన మరి ముగ్గురు దరఖాస్తులు పెట్టారు.

ఆ రెండు జిల్లాలలో వందకు పైగా యూనిట్ల ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పారిశ్రామిక వేత్తలు ప్రతిపాదనలు చేసినట్టు సహాయక సంస్థ వర్గాలు తెలియజేశాయి.

ప్రభుత్వ పర్యాయం అటువంటి ప్రచారాన్ని ప్రారంభించిన ఆనంతరం, ఆయూనిట్లను ఈ సంవత్సరం అక్టోబరు నాటికి ప్రారంభించాలని సంకల్పించింది.

# 19వ బ్లాకు వరకు పూర్తిగా సాగరు నీటి సరఫరా

## —హుజూరునగరులో అధికారి స్పష్టీకరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నల్గొండ, ఆగస్టు 23— నాగార్జున సాగరు ఎడమకాల్వ 19వ బ్లాక్‌వరకు ఆరు తళ్ళవంతులకు వచ్చే మార్చి 31 తేదీ వరకు సాగరు జలాలను సరఫరా చేయగలరని కమాండ్ ఏరియా డెవలప్‌మెంట్‌కు చెందిన అసిస్టెంట్ డైరెక్టరు శ్రీ ఎం. ఎ. జారీ మొన్న నల్గొండజిల్లా హుజూరునగర్ సమితికి చెందిన పంచాయతీల సర్పంచ్‌ల సమావేశంలో వెల్లడించారు.

సర్పంచ్‌ల వతిన శ్రీ ఎస్. శివారెడ్డి చేసిన విజ్ఞప్తిని పురస్కరించుకొని ఆయన ఈ విషయాన్ని ప్రకటించారు.

సాగరు కాల్వల చివరి భూములకు పుష్కలంగా నీరు సరఫరా జరగడానికి, వృథా నీటి మళ్ళింపు పథకాలను కరవు నివారణ నిధుల నుంచి పెక్కింటిని చేపట్ట అసంపూర్తిగా మిగిలిన వాటిని పూర్తి చేస్తూ, అవసరమయిన ఇతర ప్రాంతాలలో కొత్తపథకాలను తక్షణమే చేపట్టి శాశ్వతంగా నీటి సమస్యను పరిష్కరించవలసిన సర్పంచ్‌ల సమావేశం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినది.

తీవ్రంగా ప్రబలిన రోమల బెడదనుంచి కాపాడడానికి తగు చర్యలు గైకొనవలసిందిగా సర్పంచ్‌లు సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశారు.

సమావేశానికి స్పెషల్ ఆఫీసరు శ్రీ పురుషోత్తమరావు అధ్యక్షత వహించారు. పి. డి. ఓ. మహమ్మద్ ఇబ్రహీం వివిధ అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.

# సుబ్బనపల్లి అడవిలో బందిపోటు దొంగల అరెస్టు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కొత్తగూడెం, ఆగస్టు 23— బూర్గంపహాడ్ తాలూకాలోని ఉప్పేరు, తదితర గ్రామాలలో భయోత్పాతాన్ని కలిగించి అనేక నేరాలను చేసిన మహారాష్ట్రికుడు చెందిన హనుమంతు పంచమహాల్, మరి ఇద్దరువ్యక్తులు,ఒకస్త్రీని ములకలపల్లిపోలీసు సబ్-ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ మస్తాన్‌అలీ బూర్గంపహాడ్ పోలీసు సబ్‌ఇన్స్పెక్టరు శ్రీ వి. నరసింగరావుతో కలిసి సుబ్బనపల్లి అడవిలో అరెస్టుచేసి, వారి నుంచి బంగారు, వెండి ఆభరణాలు, ఆరు వేల రూపాయల నగదును స్వాధీనం చేసుకొన్నారు. వారిని కొత్తగూడెం మున్సిఫ్ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా, మేజిస్ట్రేట్ శ్రీ ఎన్.రాజన్న జ్యూడిషియల్ కస్టడీకి పంపారు.

# ఖమ్మం జిల్లా మహిళా క్రీడోత్సవాలు

## కొత్తగూడెం సమితి జట్టుకు రోలింగ్ షీల్డ్

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఖమ్మం, ఆగస్టు 23— ఖమ్మం జిల్లా మహిళాక్రీడోత్సవాల ముగింపు సమావేశం ఇటీవల ఇక్కడ జరిగింది. పరకు పోలీసు సూపరింటెండెంట్ శ్రీ ఎ. సుందరేశన్ అధ్యక్షత వహించారు.

జిల్లా కలెక్టర్ భార్య శ్రీమతి శోభా బెనర్జీ విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

రోలింగ్ షీల్డ్ కొత్తగూడెం వంటయతీ సమితికి లభించగా, వ్యక్తిగత చాంపియన్‌షిప్ ఇల్లెందు పంచాయతీ సమితికి చెందిన కుమారి బాలకుమారికి లభించింది.

కొత్తగూడెం, ఇల్లెందు, కూసవరం జట్టులు ప్రతిభావంతంగా ఆడాయి.

జిల్లా జడ్జి శ్రీ పాండురంగారావు ఈ ఉత్సవాలకి ముఖ్యఅతిథిగా వ్యవహరించారు. బాగా ఆడిన జట్టులను జిల్లా కలెక్టర్ శ్రీ బెనర్జీ ప్రశంసించారు.

భవిష్యత్తులో ఇటువంటి పోటీలలో మరిన్ని జట్టులు పాల్గొనాలని ఆయన ఉద్బోధించారు. జిల్లా అథిలెటిక్ ఉత్సవాల కమిటీ అధ్యక్షుడు డాక్టర్ జి. వి. జి. కృష్ణమూర్తి అతిథులకు స్వాగతం చెప్పారు. యూత్ కోఆర్డినేటర్ శ్రీ టి. నారాయణస్వామి వందన సమర్పణ చేశారు.

# నెల్లూరు సహకార స్పిన్నింగ్‌మిల్ కార్మికుల సమ్మె విరమణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 23— నెల్లూరు సహకార స్పిన్నింగ్ మిల్లు కార్మికులు నేటి నుంచి సమ్మె విరమించారు.

రాష్ట్ర చేనేత శాఖ మంత్రి శ్రీ కేశవులు, కార్మిక ప్రతినిధుల మధ్య నిన్న ఇక్కడ జరిగిన సంయుక్త సమావేశంలో ఈ నిర్ణయం గైకొనడం జరిగిందని సమ్మె నిర్వహణ సంఘం కన్వీనర్ శ్రీ ఎల్. వి. కృష్ణారెడ్డి నేడొక ప్రకటనలో తెలియజేశారు.

నిన్నటి సమావేశంలో దాదాపు 410 మంది కార్మికులకు ప్రయోజనం కలిగే విధంగా ఒక పరిష్కారం కుదిరించినట్టు ఆయన తెలిపారు. గత నెల రెండవ తేదీ నుంచి కార్మికులు సమ్మె చేస్తున్నారు.

# గ్రామాలలో సినిమా హాళ్ల నిర్మాణానికి బుణసహాయం

## —70 దరఖాస్తులు మంజూరు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, ఆగస్టు 23—గ్రామీణ ప్రాంతాలలో సినిమా హాళ్ళను నిర్మించడానికి ఆర్థికసహాయంకోసం ఏలీంపైనాన్స్ కార్పొరేషన్‌ద్వారా అందిన వంద దరఖాస్తులలో, 70 దరఖాస్తులను మంజూరుచేయడం జరిగిందని సమాచార, పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ శ్రీమతి రాజ్యం సిన్హా తెలియజేశారు.

నేటిఉదయం ఇక్కడ పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ఈ సినిమా హాళ్ళ నిర్మాణానికి ఏలీం పైనాన్స్‌కమిటీ మూడు లక్షల రూపాయలమేరకు మాత్రమే ఆర్థిక సహాయం చేస్తుందని, 25 వేల లోపు జనాభా వున్న పట్టణాలను మాత్రమే గ్రామీణ ప్రాంతాలుగా పరిగణించి, దరఖాస్తులను పరిశీలించడం జరుగుతుందని ఆమె చెప్పారు.

వివిధ అంశాలపై ఏలీం పైనాన్స్ కార్పొరేషన్ 12 డాక్యుమెంటరీ చిత్రాలను, సాలార్‌జంగ్ మ్యూజియంపై ప్రత్యేక డాక్యుమెంటరిని నిర్మిస్తున్నదని డైరెక్టర్ వెల్లడించారు.

హైదరాబాద్‌లో పెన్సార్ ఆఫీసును ప్రారంభించే విషయం గురించి ప్రస్తావిస్తూ, ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర సమాచార శాఖ మంత్రి శ్రీ అద్వానీతో ప్రస్తావించినపుడు, ఆంధ్ర ప్రాంతంలో ఎక్కువ చిత్రాలు నిర్మించినపుడు హైదరాబాద్‌లో పెన్సార్ ఆఫీసును ప్రారంభించడం జరుగుతుందని ఆయన చెప్పినట్టు శ్రీమతి రాజ్యం సిన్హా వెల్లడించారు.

గత సంవత్సరం నిర్మించిన 80 చిత్రాలలో, 35 మాత్రమే ఆంధ్ర ప్రాంతంలో తయారయ్యాయని,మిగిలినవి మద్రాసులో నిర్మించడం జరిగిందని ఆమె చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌లో చిత్ర నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని, ఏలీం పరిశ్రమకు ఎక్కువ ప్రోత్సహకాలను కూడా ఇస్తున్నదని శ్రీమతి రాజ్యం సిన్హా తెలిపారు. పాలనా వ్యవస్థను చక్కదిద్దడానికి తమ శాఖ వివిధ చర్యలు గైకొంటున్నట్టు ఆమె వెల్లడించారు.

గత రెండు, మూడు దశాబ్దాలుగా ప్రచురితమవుతున్న వారపత్రికలు సమాచార శాఖ నుంచి ప్రకటనలు పొందలేకపోతున్నాయని స్థానిక వారపత్రికల సంపాదకులు డైరెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులను పరిశీలించి, అవసరమైన సహాయం చేయగలనని ఆమె వాగ్దానం చేశారు.

ఈ సమావేశానికి డిప్యూటీ డైరెక్టర్ శ్రీ పర్వతాలరావు, డి. పి. ఆర్. ఓ. శ్రీ దారా బాబూరావు, టి. పి. ఆర్. ఓ. శ్రీ జి. కేశవరావు కూడా హాజరయ్యారు.

# శ్రీకాకుళం జిల్లాలో తక్షణ సహాయ చర్యలకై విజ్ఞప్తి

హైదరాబాద్, ఆగస్టు 23— శ్రీకాకుళం జిల్లాలోగల ఏడు లక్షల ఎకరాలలో వర్షాభావంవల్ల, నీటిసౌకర్యంలేక కేవలంనాలుగు లక్షల ఎకరాలలో మాత్రమే వరిపంట వేసినట్టు, నరసన్నపేట, పెక్కులి తాలూకాలోని కాల్వలు విరులేక ఎండిపోయినట్టు, ఈ ప్రాంతంలోని రైతులు బరీప్ పంటపై ఆశలను వదులుకున్నట్టు శాసనసభ మాజీ సభ్యుడు శ్రీ కె. కృష్ణమూర్తి ఇటీవల ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

వ్యవసాయ కార్మికులకు పనులు లేవు. కొంతమంది రైతులు ఆప్పులను అమ్ముకొంటున్నట్టు, ఈ పరిస్థితులలో తక్షణ చర్యలు తీసుకోవడానికి జిల్లాకలెక్టరుకు ఆదేశాలివ్వవలసిందిగా ఆయన ఆ ప్రకటనలో ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

# మాజీసైనికులనుంచి బుణాల వసూళ్లు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నెల్లూరు, ఆగస్టు 23—నెల్లూరు తాలూకా కామనేని చెరువు క్రింద భూములను మంజూరుచేసిన మాజీ సైనికులు ఒక్కొక్కరికి ఆరు వందల రూపాయల చొప్పున బుణాలను మంజూరు చేయనున్నది.

జిల్లా సైనికబోర్డు జిల్లాకలెక్టరు శ్రీ పి. అప్పునరావు అధ్యక్షతన ఇటీవల ఇక్కడ సమావేశమై పై నిర్ణయాన్ని గైకొన్నది.

ముసునిపాలిటికి చెందిన కాలనీలో 20మంది మాజీసైనికులకు నివేశనస్థలాలను మంజూరు చేశారని, అక్కడ ఆ కాలనీలో ప్రాథమిక సౌకర్యాలను కలుగచేయాలని కూడా ఆ సమావేశంలో తీర్మానించారు.

25 మంది మాజీ సైనికులకు 75 వేల రూపాయలు బుణాలను మంజూరు చేశారని, వాటి వసూళ్ళకు గట్టి చర్యలు గైకొనవలెనని సమావేశంలో స్థిరయించారు

ఉచితము! ఉచితము!
తెల్లమచ్చలు
అన్ని రకాల పర్యంగు, ఎరుపు రంగుగు మా ప్రత్యేక మందు అయిదు రోజులలో హరిస్తుంది. త్వరలోనే చర్మము మామూలు రంగు పొందును. ప్రచార నిమిత్తము ఒక సీసా మందు ఉచితంగా పంపబడును. వెంటనే వ్రాయండి. వివరాలకు.
Bharat Ayurvedashram
P.O. Katri Sarai (Gaya)

# వర్గీకృత ప్రకటన

ఫలితాలు

కమల ప్రింటర్స్ (రిజిస్టర్డు)
సీతాఫలమండి (పోస్టు).
సికింద్రాబాద్ – 500 361.

పోటీ నెం 1 కిసోల్యూషన్ 1.ఆదివరాళ క్షి 2. మల్లమ్మకథ+పోటీ నెం. 2 వివరాలకు, ది16-8-77 "ఆంధ్రజ్యోతి" చిక్లీ చూడండి.

# బొబ్బిలి ప్రాంతం చెరకు రైతుల ధర్నా

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బొబ్బిలి, ఆగస్టు 23— బొబ్బిలి, సీతానగరం చక్కెర ఫ్యాక్టరీలను వెంటనే ప్రభుత్వం స్వాధీనంచేసుకోవాలని కోరుతూ పెంట, రంగరాయపురం గ్రామాలకు చెందిన 100 మంది ఐక్య కార్యాచరణ సమితికి చెందిన చెరకు రైతులు శ్రీయుతులు ముద్దాల అప్పలస్వామి నాయుడు, చేరువల్ల వాసినాయుడు, అవియాల సత్యం నాయుకత్వాన ధర్నా జరిగింది.

ఎట్టణ కళాని సంఘం, తదితర సంఘాలకు చెందిన 15 మంది వంతులు వారీ ఏరాహార దీక్ష జరిపుతున్నారు.

# జంటనగరాలలో ధరవరలు

హైదరాబాద్, ఆగస్టు 23— జంటనగరాలలోని చిల్లర ధాన్యం, కిరాణా వర్తకుల సంఘం వారి నేటి టోకు ధరలివి (క్వింటాళ్లలో)

బియ్యం: మసూరి: 225, అక్కులు: 185. హంసలు: 165,

తొన్నలు: తెల్లవి: 145 పచ్చవి: 138, హైబ్రిడ్. 128.

గోధుమలు: పర్వతి: 160 బన్సీలు 200.

కందిపప్పు: 360, మినపప్పు: 330.385. పెసరపప్పు: 395. శనగపప్పు: 215. బెల్లం: 150--200. మిర్చి: 700. వేరుశనగపప్పు: 640. చింతపండు 880.

# వెండి,బంగారం ధరలు

హైదరాబాద్, ఆగస్టు 23— బంగారం కొనుగోలు ధర: 608. అమ్మకం ధర: 610.

వెండి (కిలోగ్రాం) కొనుగోలు ధర: 1195-00. అమ్మకం ధర: 1205-00.

# వీరఘట్టంలో వ్యక్తికి కత్తిపోట్లు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పార్వతీపురం, ఆగస్టు 23— శ్రీకాకుళం జిల్లా వీరఘట్టంలో ఇటీవల ఒక వ్యక్తి మరొక వ్యక్తిని నడిబజారులో కత్తితో దారుణంగా పొడిచిన సంఘటన తెలియవచ్చింది.

ఈ ఇరువురు బస్తాలుమోసే కూలీలని, బస్తాలుమోసే రేటు విషయంలో వారు తీవ్రంగా పోరాడుకున్నారని, కక్ష సాధించుకు ఒక వ్యక్తి మరోవ్యక్తిని కత్తితో పొడిచి, పోలీసు స్టేషన్‌కు వెళ్ళి లొంగిపోయాడని తెలిసినది.

పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# మిర్యాలగూడలో పశువుల సంత

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మిర్యాలగూడ, ఆగస్టు 23 — ఇటీవల మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ ఏర్పాటు చేసిన పశువుల సంతకు నల్గొండ జిల్లా కలెక్టరు శ్రీ జి హనుమంతరెడ్డి ప్రారంభోత్సవం చేశారు. పశువు మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ ఎ. మదినాచారి అధ్యక్షత వహించారు.

ఎ. డి. ఎం. శ్రీ ఎం. సత్యనారాయణ, ఆర్. డి. ఓ. శ్రీ రాజిరెడ్డి తదితరులు ప్రసంగించారు. తొలుత యువజన నాయకులు శ్రీ టి. మధుసూదన్‌రెడ్డి స్వాగతం పలికారు.

# 1977-78లో 750 లక్షల మేరకు రైతులకు బుణ సహాయం

## విజయనగరం సహకార బ్యాంకి కార్యక్రమం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, ఆగస్టు 23 — 1976-77 సంవత్సరంలో 571 లక్షల రూపాయల మేరకు రైతులకు బుణాలను ఇచ్చిన విజయనగరం సహకార కేంద్ర బ్యాంకి 1977-78లో 750 లక్షల మేరకు బుణాలివ్వాలని తలపెట్టింది

1976-77లో ఈ బ్యాంకి బుణాలలో అధిక భాగం 382 లక్షల రూపాయలు చెరకు ఉత్పత్తిదారులకు లభించాయి వాణిజ్య పంటలకు బుణాలను తగ్గించాలని నిర్ణయించిన దృష్ట్యా 1977-78 లో చెరకు ఉత్పత్తి దారులకు 323 లక్షల రూపాయల మేరకు మాత్రమే బుణాలు లభిస్తాయి.

ఈ నిర్ణయాలకు అనుగుణంగా 1977-78 లో వరి పంటకు 290 లక్షల రూపాయలమేరకు బుణాలు ఇవ్వాలని బ్యాంకి కార్యవర్గి శ్రీ ఎస్ రామరాజు సైనిషయాలు తెలిపారు.

1976-77లో వేరుశనగ పంటకు 12 లక్షలు, జనుముకు 19లక్షలు, ఆరుటి తోటలపెంపకానికి 120 వేలు, పొగాకు పంటకు 58వేల రూపాయలమేరకు బ్యాంకి బుణాలు ఇచ్చింది.

విశాఖపట్నంజిల్లా అంతటా, శ్రీకాకుళం జిల్లాలోని ఐదు తాలూకాలలోను బ్యాంకి కార్యకలాపాలు సాగిస్తున్నది

# దర్గమిట్ట స్కూలులో మంచినీటి బావి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నెల్లూరు, ఆగస్టు 23— దర్గమిట్ట విశ్వభారతి స్కూలులో మంచినీటి బావికి జిల్లా సెషన్స్ జడ్జి శ్రీ పి. వి రంగారెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

ఈ మంచినీటి బావిని శ్రీ కించెర్ల పుల్లయ్యశ్రేష్ఠి బహూకరించగా, బావి త్రవ్వకానికి లయన్స్‌క్లబ్బు చర్యలు తీసుకొన్నది ఈ సందర్భంగా ఒక సమావేశం జరిగింది

నెల్లూరు లయన్స్ క్లబ్బు అధ్యక్షుడు శ్రీ పి. ఎస్. రామచంద్రరావు స్వాగతం పలికారు. హాస్టల్ భవనాలను నిర్మించడానికి విరాళాలివ్వవలసిందిగా శ్రీమతి పి. రాజమ్మ విజ్ఞప్తి చేశారు.

# హైదరాబాద్‌లో చార్టర్డ్ అకౌంటెంట్స్ సమావేశం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 23— సహకార రంగంలోని పరిశ్రమలలో నిపుణులైన చార్టర్డ్ అకౌంటెంట్లు తప్పనిసరిగా వుండాలని, లేకపోతే ఆ రంగం దెబ్బతింటుందని రెవిన్యూ మంత్రి శ్రీ నరసారెడ్డి మొన్న సూచించారు.

దక్షిణ భారత పరిశ్రమలలోని చార్టర్డ్ అకౌంటెంట్ల రెండు రోజుల సమావేశానికి మంత్రి శ్రీనరసారెడ్డి నిన్న ఇక్కడ ప్రారంభోత్సవం చేశారు నిపుణుల సలహాలు లేకుండా పరిశ్రమలలోకి దిగినవారు పాలదెబ్బతింటున్నారని ఆయన హెచ్చరించారు హైదరాబాద్‌లో పలే దక్షిణాది రాష్ట్రాలలో కూడా ఉచితంగా సలహాలిచ్చే చార్టర్డ్ అకౌంటెంట్లుఅవసరమని మంత్రి చెప్పారు ఇతర దేశాలతో పోల్చిచూస్తే మన దగ్గర పారిశ్రామికాభివృద్ధి 2.3 శాతానికి మించిలేదని, నిపుణులు, వనరులు, మానవసంపద వినియోగంచేసి గరిష్ఠ సౌకర్యాలు రాబట్టే తీరు ఆలోచించాలని శ్రీ నరసారెడ్డి అన్నారు.

తొలుత శ్రీ జి సత్యనారాయణ నివేదిక సమర్పిస్తూ, సరైన సలహా వుంటే ఇన్నిన్ పరిశ్రమలు కుంటుపడేవి కావన్నారు.

సమావేశానికి శ్రీ వి. జపవరాజు స్వాగతం పలికారు. భారత చార్టర్డ్ అకౌంటెంట్స్ సంస్థ అధ్యక్షుడు మాట్లాడిన అనంతరం శ్రీ ఎం.ఆర్. టాగూర్ వందన సమర్పణ చేశారు.

వెనిగండ్ల తాతయ్య, జంజనం మంగళాది డిగ్రీకాలేజి,
(మేనేజ్డు బై : సి. కె. హైస్కూలు కమిటీ

రు. 5000 విలువగల బహుమతులు గెలవండి—ఎంట్రీఫీజు లేదు

సహాయమునకు 34
మొత్తంగలనమూనా

| | | | |
|---|---|---|---|
| 1 | 16 | 13 | 4 |
| 11 | 6 | 7 | 10 |
| 8 | 9 | 12 | 5 |
| 14 | 3 | 2 | 15 |

మొదటి బహుమతి: వాచీలు, కెమెరాలు, టేప్‌రికార్డర్, రికార్డ్ ప్లేయర్స్, జపాన్ మోడల్ ట్రాన్సిస్టర్ మొదలైన వాటిలో ఏదైనా ఒకటి. కన్సోలేషన్ బహుమతి: అమెరికన్ డిజైన్ చీరలు లేక జపాన్ మోడల్ ట్రాన్సిస్టర్స్ పగం ధరపై. ఇతర వాటితోపోలుగా వున్న సొల్యూషనుకు మొదటిబహుమతి. అదేరకంగా వున్న సొల్యూషన్లకు కన్సోలేషన్ బహుమతి వుండును ఇది ఒక పేల్పు ప్రమోషను పథకం. ప్రమోషర్లి తీర్మానము జాయ మైనది మరియు చట్టబద్ధమైనది. ముగింపు లేదు: 8-9-77. తెల్లకాగితంపై నమూనాలో చూపబడినవిధంగా పదహారుఖాళీగడులను తయారుచేసి 2 (రెండు) నుండి 17 (పదిహేడు) వరకు గల అంకెలను ఒకేసారి ఉపయోగించి నిలువుగా, అడ్డముగా అయిమూలగా ఎటుకూడినా మొత్తం 38 (ముప్పై ఎనిమిది) వచ్చునట్లు అమర్చాలి. బహుమతి గెలుపొందిన వారు ఆయా బహుమతులకు సంబంధించి పోస్టేజి, ప్యాకింగ్ ఫీజు చెల్లించుటకు తెలియపర్చబడును. ఇంటిమేషన్ లెటర్‌తో జతపరిచిన దానిలో నీయబడిన విధముగా బహుమతులు పంచబడును. ఒక కుటుంబము ఒక ఎంట్రీ మాత్రమే వంపాలి. మొట్టమొదటగా అందిన ఎంట్రీకు స్పెషల్ బహుమతిగా రు 101/-నగదు ఇవ్వబడును.

ALKA TEXTILES (AJ)
Bhajan Pura, (JamnaPaar)Delhi-155



Royal Government of
Bhutan Lottery

తింపు, భూటాన్ వద్ద ది 18-8-77 న జరుపబడిన 3 వ డ్రా ఫలితాలు
(ది 17-7-77 న జరుపబడిన మినీ డ్రా ఫలితాలతో)

1 (ఒకటి) మొదటి బహుమతి (రు 1,00,000) : B 407564
1 (ఒకటి) రెండవ బహుమతి (రు. 20,000/-) : C 289179
1 (ఒక బహుమతి) రు. 10,000/- లు : C 857946
5 (అయిదు) ఒక్కొక్కటి రు 5,000/-లు బహుమతులు C 296125 A 355194 B 252186 C 384597 D 304164

ఒక్కొక్కటి రు. 1,000/- బహుమతులు A 257818, A 261347 B 232789 B 271625 C 210915 C 121071 D 108753 D 382687

ఒక్కొక్కటి రు. 100/- బహుమతులు అన్ని సీరీస్‌లకు సమానం.
364337, 346062, 241047, 282942, 231109, 320681, 148812, 330479 141068, 396504, 317790, 128110, 318920, 494752, 219729, 464520 224051, 300312, 282088, 318314.

ఒక్కొక్కటి రు. 50/- బహుమతులు అన్ని సీరీస్‌లకు సమానం,
247694, 276613, 324887, 424738, 148632, 142479 448137, 223999, 309435, 457638, 493571, 267206, 498804, 367865, 293282, 434318, 487552, 183955, 120535, 100577.

ఒక్కొక్కటి రు. 25/-బహుమతులు (దిగువ నాలుగు అంకెలు అంతమయ్యే అన్ని సంఖ్యలు)
7104, 6104, 2883, 9611, 1673, 0644, 3797, 8693, 0325 5472, 5778.

వార్తా పత్రికలలో గెలుపొందిన టిక్కెట్ల నంబర్ల ప్రకటనలో ఏదైనా తప్పు దొర్లినచో ప్రభుత్వం బాధ్యత వహించదు.

4 వ డ్రా కొరకు టిక్కెట్లు ఇప్పుడు అమ్మకములో గలవు:
మినీ డ్రా: 18-9-77/మెయిన్ డ్రా: 16-10-77
1 వ బహుమతి: మినీ డ్రాలో రు. 10,000/- మరియు మెయిన్ డ్రాలో రు, 1,00,000/-
టిక్కెట్టు ఒక్కటి ఖరీదు: రు. 1/- మాత్రమే.
బహుమతి ఇచ్చినప్పుడు ఆదాయం పన్ను మినహాయించుటలేదు.
టిక్కెట్లకు మరియు ఇతర వివరాలకు హా సోల్ ఏజంటును దయచేసి సంప్రతించండి.

ఫోను : 35-33300
గ్రామ్ : SPALRUB

యస్. పాల్ అండ్ కంపెనీ
28, మహాత్మా గాంధి రోడ్డు,
కలకత్తా — 700 009.

తింపు, భూటాన్
ఆగస్టు 18, 1977

నం. డి. పెరింగ్
ఫైనాన్స్ సెక్రటరీ,
మినిస్టరీ ఆఫ్ ఫైనాన్స్,
రాయల్ గవర్నమెంట్ ఆఫ్ భూటాన్.


## ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం

నీటిపారుదల మరియు విద్యుచ్ఛక్తి విభాగం

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం, ఐ. అండ్ పి. డి.
డ్రైనేజ్ మెకానికల్ డివిజన్, ఏలూరు.

### టెండరు నోటీసు నెం. 4/77-78/3153/M/ ది 18-8-1977

Let 'C' స్క్రేపర్లకొరకు స్పేర్లు పరవరా నిమిత్తం ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు డ్రైనేజ్ మెకానికల్ డివిజన్, ఏలూరు. పశ్చిమ గోదావరిజిల్లా ఏ. పి. వారిచే నీటి వేయబడిన టెండర్లు ది. 12-9-1977 సా. గం. 4-00 ల వరకు కోరబడుచున్నవి. ఆసక్తిగల టెండరుదార్లు సమక్షంలో అదేరోజు సా. గం. 4-30 లకు నీల్లు టెండర్లు తెరువబడును.

షెడ్యూలు

| వరుస నెం. | వివరం | దరావత్తు | టెండరు షెడ్యూలు ఖరీదు |
|---|---|---|---|
| 1. | జి.ఎమ్. ఇంజన్లలో బిగించబడిన Let "C" స్క్రేపర్ల కొరకు స్పేర్లు పరవరా | రు 1000/- | రు.పై. 10-40 |

వివరములుగల టెండరు షెడ్యూలు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డ్రైనేజి మెకానికల్ డివిజన్, ఏలూరు (534002) పశ్చిమ గోదావరి జిల్లా వారినుండి అభ్యర్థనపై రు.10-40లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, డ్రైనేజి మెకానికల్ డివిజన్, ఏలూరువారి పేరున స్టేట్ బ్యాంకి ఆఫ్ ఇండియా, ఏలూరువద్ద చెల్లింపబడునట్లు డిమాండు డ్రాఫ్టు రూపంగా పంపి పొందవచ్చు ఇతర పద్ధతిద్వారా చెల్లింపు అంగీకరించబడదు. టెండరు షెడ్యూళ్ళ నిమిత్తం దరఖాస్తులు పనివేళలలో ది. 27-8-1977వరకు తీసుకొనబడును మరియు ది. 2-9-1977 వరకు పనివేళలలో జారీ చేయబడును. టెండరుషెడ్యూళ్ళ కొరకు దరఖాస్తులు గడువుతేదీ తరువాత తీసుకొనబడినవి మరియు / లేదా టెండరు షెడ్యూళ్ళ విలువ తొలిసారి పోయినను గుర్తించబడవు టెండరుదారు టెండరు షెడ్యూళ్ళను రిజిష్టరు పోస్టుద్వారా పొందగోరినట్లయితే టెండరు షెడ్యూళ్ళ విలువకు రు. 2-50 అదనంగా కలిపి పంపాలి. టెండరు షెడ్యూలు ఎట్టి పరిస్థితులలోను వాపసు చేయబడదు.

ఏ టెండరునైనా లేక అన్ని టెండర్లను ఏ కారణము తెలుపకయే తిరస్కరించు హక్కు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు రిజర్వు చేసుకొనియున్నారు.

(సం) ఎ. వెంకటేశ్వర్లు,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు.
డ్రైనేజి మెకానికల్ డివిజన్, ఏలూరు

Printed and Published by K.L.N. Prasad at Andhra Printe Ltd., Vijayawada-520010. Editor: Nanduri Ramamohana Ra

# ఫుట్‌బాల్ పోటీలో కేరళ పోలీస్ జట్టు సెమీ ఫైనల్స్‌కు చేరిక

కోయంబత్తూరు, ఆగస్టు 23— డాక్టర్ సుబ్బరాయన్ ట్రోఫీకోసం ఇక్కడ జరుగుతున్న అఖిల భారత ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలలో కొచ్చిన్, పోర్టు ట్రస్ట్ జట్టును 2-1 గోల్స్ తేడాతో ఓడించి, కేరళ పోలీస్ కేన్నూర్ జట్టు సెమీ ఫైనల్స్‌కు చేరుకుంది. విజేతలైన పోలీస్ జట్టుకు వచ్చిన రెండు గోల్స్ ఆట మొదటి సగంలో లభించాయి. పోలీస్ జట్టులోని ప్యాట్రిక్ ఫెర్నాండెజ్ ఈరెండు గోల్స్‌ను సాధించాడు.

## ఆస్ట్రేలియా- మిడిల్ సెక్స్‌ల మధ్య క్రికెట్ మ్యాచ్ "డ్రా"

లండన్, ఆగస్టు 23— ఆస్ట్రేలియా ఇంగ్లీషు కంట్రీ ఛాంపియన్స్ మిడిల్‌సెక్స్ జట్ల మధ్య ఇక్కడ జరుగుతున్న మూడు రోజుల క్రికెట్ మ్యాచ్ నిన్న ఆఖరిరోజు వర్షం కారణంగా ఆట "డ్రా" అయింది.

నిన్న మూడవ రోజు వర్షం కురిసే సమయానికి మిడిల్ సెక్స్ జట్టు తమ రెండవ ఇన్నింగ్స్‌లో వికెట్ నష్టపోకుండా 18 పరుగులు చేసింది

ఆస్ట్రేలియా జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 149 పరుగులు చేసి ఆలౌట్ అయింది. మిడిల్‌సెక్స్ జట్టు తమ మొదటి ఇన్నింగ్స్‌లో 207 పరుగులు చేయగలిగింది

## బార్డోలాయ్ ట్రోఫీ ఫుట్‌బాల్ పోటీలు

గౌహతి, ఆగస్టు 23— బార్డోలాయ్ ట్రోఫీ కోసం ఇక్కడ జరుగుతున్న ఫుట్‌బాల్ పోటీలలో థిబ్రూఘర్ టౌన్ క్లబ్ జట్టును 6-1 గోల్స్ తేడాతో ఓడించి, కలకత్తాకు చెందిన కిడ్డెర్‌పూర్ జట్టు నాల్గవ రౌండ్‌లోకి చేరుకుంది. ఆట మొదటి సగంలో కిడ్డెర్‌పూర్ జట్టు రెండు గోల్స్‌ను సాధించింది.

కిడ్డెర్‌పూర్ జట్టులోని బిశ్వజీత్ భట్టా మూడు గోల్స్, రాజీవ్ రెండు గోల్స్, శంకర్ ఒక గోలు సాధించారు.

## సీనియర్ డివిజన్ ఫుట్‌బాల్ లీగ్ పోటీలు

కలకత్తా, ఆగస్టు 23— ఇక్కడ జరుగుతున్న సీనియర్ డివిజన్ ఫుట్‌బాల్ లీగ్ పోటీలలో పోర్టుట్రస్టుపై 1-0 స్కోరు ఆధిక్యతతో సల్కియా ఫ్రెండ్స్ జట్టు విజయం సాధించింది.

కుమార్‌తులి జట్టు మ్యాచ్‌లో పాల్గొన పందున మొహమ్మదన్ స్పోర్టింగ్, కుమార్ తులి మధ్య జరగవలసిన మ్యాచ్ రద్దయింది.

## నేషనల్ స్కూల్ గేమ్స్

కలకత్తా, ఆగస్టు 23— 22 వ నేషనల్ స్కూల్‌గేమ్స్ వచ్చే అక్టోబరు 27 నుంచి 31 వ తేదీ వరకు అమృతసర్‌లో జరుగనున్నట్టు భారతీయ స్కూల్స్ గేమ్స్ సమాఖ్య కార్యదర్శి శ్రీ అమల్‌బోస్ వెల్లడించారు.

నిన్న ఇక్కడ సమాచార్ ప్రతినిధితో మాట్లాడుతూ, బాస్కెట్‌బాల్, కో కో, కబడ్డీ, టేబుల్ టెన్నిస్, ఫుట్‌బాల్, ఈత పోటీలలో రెండు వెలమంది పైగా బాలబాలికలు పాల్గొంటారని ఆయన చెప్పారు.

## బర్మా ఆయిల్ కంపెనీ వాటాల స్వాధీనం

ఢిల్లీలో తుది చర్చలు

న్యూఢిల్లీ, ఆగస్టు 23— పంయుక్త రంగంలోగల ఆయిల్ ఇండియా కంపెనీలో బర్మా ఆయిల్ కంపెనీ కలిగివున్న 50శాతం వాటాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకునే విషయమై తుది ఘట్టం చర్చలు క్రిందటి వారాంతాన ఇక్కడ ప్రారంభమయ్యాయి.

నష్ట పరిహారం మొత్తాన్ని నిర్ణయించడం ఈ చర్చలలో ప్రధానాంశంగా వుంది. ప్రభుత్వం తరపున ప్రధాన ప్రతినిధిగా పెట్రోలియం మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ బి.బి.వాహ్రో, బర్మావర్గం కంపెనీల తరపున ముఖ్యప్రతినిధిగా శ్రీ జె. సి. ఏన్‌లాయ్ ఈ చర్చలలో పాల్గొంటున్నారు.

## కొత్తగూడెంలో బాలిక అపహరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కొత్తగూడెం, ఆగస్టు 23— గిరిజన మైనర్ బాలికను అపహరించాడనే నేరారోపణపై రామోజీ రామమూర్తికి స్థానిక మునిసిఫ్ మేజిస్ట్రేటు శ్రీ ఎన్. రాజన్న ఆరు నెలలు కైదుశిక్ష విధించారు




దాసరినారాయణరావు
ఇదేమి న్యాయం
గంగిగోవును కసాయి కమ్మవచ్చు-
పండు బ్రాహ్మణు నోట
ముంచవచ్చు
పేకముక్కల
అగ్గిపాలుచేయ
పాపాతి పాపమే
పిచ్చిపెళ్లామా!
పేకాటపై ఆధునిక భాష్యం
భాష్యకారుడు-రావికొండలరావు
JAGAPATHI




దాసరినారాయణరావు
క్రిస్ కన్నీ
యస్.వి.యస్. ఫిల్మ్స్
జీవితమే ఒక నాటకం
పావుకూరు జానకి
నెం.11. కృష్ణమాచారిరోడ్
నుంగంబాకం, మద్రాస్-34
THARAKAKHNA



# రేపే విడుదల!

ఈ దిగువ కేంద్రములలో ఉదయం ఆటతో ప్రారంభం

| | | |
|---|---|---|
| శ్రీ దుర్గాకళామందిరం | — | విజయవాడ |
| శ్రీ వెంకటేశ్వర టాకీస్ ఎ/సి | — | .. |
| శేషమహల్ | — | నెల్లూరు |
| రంగమహల్ | — | .. |
| నాజ్ థియేటర్ | — | గుంటూరు |
| హరిహరమహల్ | — | .. |
| వెంకటేశ్వర టాకీసు | — | తెనాలి |
| గెయిటీ థియేటర్ | — | .. |
| నవభారత పిక్చర్ ప్యాలెస్ | — | ఒంగోలు |
| తులసీరామ్ పేరడైజ్ | — | .. |
| శాంతి థియేటర్ | — | చీరాల |
| ప్రసాద్ పిక్చర్ పేలస్ | — | .. |
| బృందావన్ టాకీస్ | — | మచిలీపట్నం |
| శరత్ టాకీస్ | — | గుడివాడ |
| శ్రీ సత్యనారాయణ టాకీస్ | — | భీమవరం |
| సటరాజ్ థియేటర్ | — | .. |
| వెంకట్రామ టాకీస్ | — | ఏలూరు |
| రమామహల్ | — | .. |
| విజయ టాకీస్ | — | తాడేపల్లిగూడెం |
| రామతులసి థియేటర్ | — | .. |
| అశోక మహల్ | — | రాజమండ్రి |
| ఊర్వశి ఎ/సి | — | .. |
| లీలామహల్ | — | పాలకొల్లు |
| రత్నా టాకీస్ | — | .. |
| వీరనారాయణ టాకీస్ | — | తణుకు |
| లీలామహల్ | — | అమలాపురం |
| వెంకటేశ్వర పిక్చర్ పేలస్ | — | నరసరావుపేట |
| నాగూర్ వాలి టాకీస్ | — | .. |
| థియేటర్ కల్పన | — | కాకినాడ |
| ఆనంద్—ఎ/సి. | — | .. |
| థియేటర్ శ్రీలక్ష్మి | — | అనకాపల్లి |
| శ్రీ సత్యనారాయణ పిక్చర్ పేలస్ | — | .. |
| శ్రీ సరస్వతీ పిక్చర్ పేలస్ | — | విశాఖపట్నం |
| లీలామహల్ | — | విజయనగ |
| శ్రీ కృష్ణా సినిమా | — | |
| అలంకార్ | — | |
| రామకృష్ణ థియేటర్ | — | శ్రీకాకు |
| శ్రీనివాస మహల్ | — | .. |
| వి. వి. మహల్ | — | తిరుప |
| శాంతి థియేటర్ | — | అనంతపుర |
| ఆనంద్ (ఎ/సి) | — | కర్నూలు |
| లక్ష్మీరంగా పిక్చర్ పేలస్ | — | కడప |
| శ్రీనివాస థియేటర్ | — | చిత్తూరు |
| ముబారక్ | — | బళ్ళారి |
| శాయిబాబ పిక్చర్ పేలస్ | — | ప్రొద్దుటూరు |
| శాంతి (ఎ.సి) | — | హైదరాబాదు |
| కమల్ .. | — | .. |
| శ్యామ్ (ఎ.సి) ఖైరతాబాదు | — | .. |
| శోభన బాలానగర్ | — | .. |
| పేరడైజు (ఎ.సి) | — | సికింద్రాబాదు |
| కృష్ణా కళామందిర్ | — | వరంగల్లు |
| సరోజ్ | — | .. |
| రాఘవ మహల్ | — | ఖమ్మం |
| శ్రీనివాస మహల్ | — | .. |
| నాగార్జున | — | మిర్యాలగుడ |

నేటి రాత్రి 9-30 గంటలకు నటరత్న శ్రీ యన్. టి. రామారావుగారి వ్యాఖ్యానంతో పై చిత్రంపై ఆకాశవాణి విజయవాడ, హైదరాబాద్ కేంద్రములలో ప్రత్యేక రేడియో కార్యక్రమం వినండి.